RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 102 పేజీలు: 08 శుక్రవారం26సెప్టెంబర్2025




# తెలంగాణలో సీఎం బ్రేక్‌ఫాస్ట్

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు.కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు.

# డీఎస్సీ అంటే సీబీఎన్

ప్రజా గొంతుక డెస్క్ దేశానికి అధినేత అయినా సరే.. గురువు వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిందేనని హితవు పలికారు. తాను టెన్త్ క్లాస్ వరకూ నామమాత్రంగానే చదివానని, ఫండమెంటల్స్ లో నారాయణ లెసన్స్ చెప్పారని తెలిపారు.



ఇక అమెరికా వెళ్లినపుడు ప్రొఫెసర్ రాజిరెడ్డి తనకు విద్యావ్యవస్థ గురించి చెప్పారన్నారు. విద్య గురించి తనకు అవగాహన ఉందని, అందుకే తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే సీబీఎన్ అని కొనియాడారు




# గ్లోబల్ సీడ్ క్యాపిటల్ గా తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రం సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో గ్లోబల్ సీడ్ క్యాపిటల్‌గా నిలుస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు

# కేటీఆర్ అరెస్ట్ తప్పదు

ప్రజా గొంతుక డెస్క్ కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ..'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం.





# బీజేపీని గద్దె దించాలి

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్హర్యానాలో బీజేపీని గద్దె దించే సమయం ఆసన్నమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. గురువారం హర్యానాలో నిర్వహించిన మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 112వ జయంతి ఉత్సవంలో ఆమె పాల్గొని నివాళు లర్పించారు.రైతుల కోసం దేవీలాల్ ఎంతో చేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశంలోనూ, హర్యానాలోనూ రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వమున్నదని చెప్పారు. రైతులను ఏళ్లతరబడి జైళ్లలో వేస్తున్నదని విమర్శించారు.

# కారెక్కిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప...

ప్రజా గొంతుక డెస్క్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి కారు పార్టీలో చేరారు. గత ఏడాది కాంగ్రెస్ లో పార్టీలో చేరిన ఆయన కొద్ది రోజుల కిందట హస్తం దోస్తీకి కటీఫ్ చెప్పడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు.ఇప్పుడు మళ్ళీ బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆయన తమ్ముడు జడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణా రావు ఇద్దరికీ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025



# పోచమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల స్టీల్ అందజేసిన :

అమ్రాది జగదీష్ ముదిరాజ్ ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 25//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయల స్టీల్ అందజేసినట్లు అమ్రాది జగదీష్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు జగదీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం అమ్రాది జగదీష్ ముదిరాజ్ మాట్లాడుతూ దేవాలయం నిర్మించాలంటే ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే గానీ అలాంటి అవకాశం రాదని,నన్ను పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి నా వంతు కృషి చేస్తా అన్నారు.అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల మాజీ ఎంపి పి పి వావిలాల నర్సింలు,దౌల్తాబాద్ గ్రామ మాజీ సర్పంచి వెంకటేష్, దౌల్తాబాద్ మాజీ ఎంపీ టి సి సతీష్,బి ఆర్ ఎస్ యువ నాయకులు తుమ్మల పల్లి కిషోర్,బి ఆర్ ఎస్ నాయకులు శేఖర్ గౌడ్,సాయి కుమార్,వెంకటేష్ గౌడ్,తదితరులు ఉన్నారు



# పెన్షన్ లుసొంతగ్రామంలోనేఇవ్వాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25 నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఆసరా పెన్షన్లు కొంతమందికి గ్రామంలో కాకుండా పక్క గ్రామ పంచాయతీ తుమ్మడం గ్రామంలో ఇస్తున్నారని, లబ్ధిదారులకు సొంత గ్రామాల్లోనే పెన్షన్ ఇవ్వాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నూనె వెంకట్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు మలికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలోని కొంతమందికి వృద్ధులకు గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఉన్నప్పటికీ ఇక్కడ ఇవ్వకుండా కొంతమందిని పక్క గ్రామపంచాయతీ తుమ్మడం గ్రామంలో పెన్షన్ ఇవ్వడం వల్ల వృద్ధుడు ఇబ్బందులకు పడుతున్నారని, పెన్షన్ల కోసం సుమారు 5 కిలోమీటర్ల దూరం వెళ్లి రావాలన్నా, అక్కడ సమయానికి చేరుకోలేకపోయినా తిరిగి మరలా మరలా పెన్షన్ కోసం వెళ్లాల్సి వస్తుందని, అక్కడ కూడా రోజంతా లైన్లో నిలబడ లేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.. ఆసరా పెన్షన్ లబ్ధిదారులందరికీ గ్రామంలో ఇస్తున్నప్పటికీ కొంతమందికి మాత్రమే పక్క గ్రామపంచాయతీలో ఇవ్వడం సరైంది కాదని అందరికీ ఒకే చోట పెన్షన్ మంజూరు చేయాలని వారు అన్నారు. నెల అంతా ఆసరా పెన్షన్ డబ్బుల కోసం ఎదురు చూస్తే వృద్ధులను ఇబ్బందులకు గురి చేయకుండా సొంత గ్రామంలోని పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యర్రంశెట్టి శ్రీరాములు, రామ్ మల్లయ్య, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు




# స్వచ్ఛతా హి సేవా స్వచ్చోత్సవాలు

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్ ):చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పదవ వార్డులో స్వచ్ఛతా హి సేవా స్వచ్చొత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మజ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు,ఈగలు,క్రిమి,కీటకాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మజ గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ ప్రతి వాడకు రావడం జరుగుతుందని చెత్తాచెదారం అంతా ట్రాక్టర్ లో వేసి పరిశుభ్రతను కాపాడాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం లో తొట్లలో కుండలలో నీళ్లను నిలువ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.అట్లా నీళ్లు నిలువ చేసుకున్నట్లయితే దోమలు పెరిగి ప్రజల మీద దాడి చేసి మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చేటువంటి అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వై నితీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ పన్నాల రాజు రెడ్డి స్కూల్ ఛైర్మన్ మల్కాపురం సుగుణమ్మ, రాసాల జంగయ్య, మాజీ వార్డ్ మెంబర్ జాంగీర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కుంటి పారిజాత కారోబార్ చింతకింది రమేష్,వివో లు కొయిగూర లావణ్య,ఏసూరి విజయ,ఏసూరి నర్సింహా బొమ్మ సాలయ్య ఊదరి రమేష్,ఎస్ కే కరీం,బురాన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.బ్

# అక్టోబర్ 9న నల్గొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం.



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25 నల్గొండ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు కమిటీ, ఇనాంధార్ ముతవల్లి ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా గణనీయమైన చరిత్ర కలిగి ఉందని, ప్రతి సంవత్సరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని తెలిపారు.అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశించారని అన్నారు. ప్రతిసారి లాగానే ఈసారి దాదాపు నెల రోజుల పాటు ముతవల్లీలు ఇనాంధార్లు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగలా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాలు గంగా జమున తహజీబ్ కు నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీపుల్ల ఖాద్రి దర్గా నిదర్శనమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించడం నల్లగొండ కే గర్వకారణమని తెలిపారు.దర్గా ఘాటు రోడ్డుకు మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ, కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గంధం ఊరేగింపులో స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.అనంతరం గుమ్మల మోహన్ రెడ్డి, అధికారులు,ఉర్సు కమిటీ సభ్యులు, ఇనాంధార్ మూతవల్లిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉర్సు గోడపత్రికను ఆవిష్కరించారు. కమిటీ, ఇనాంధార్ మూతవల్లిలు దర్గా ప్రాంగణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై నివేదికను మున్సిపల్ అధికారి డి ఈ అశోక్ కు అందజేశారు. అక్టోబర్ 9న స్థానిక మదీనా మసీదు నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేతుల మీదుగా గంధం ఊరేగింపు, 10న దీపాలంకరణ, 11న ప్రముఖ ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డి.ఈ. అశోక్, మాజీ కౌన్సిలర్ నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, సిపిఎం నాయకులు హాశం సాబ్, మసి అడ్వకేట్, ఇనాంధార్ ముతవల్లీలు సయ్యద్ సమీయుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, అవైయిస్ ఖాద్రి, తబరేస్ ఖాద్రి, రయ్యన్ ఖాద్రి, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు హాశం, ఠాగూర్ అడ్వకేట్, ఇంతియాజ్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సమద్, కమిటీ సభ్యులు జియావుద్దీన్, పాషా, ఇర్ఫాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం 24.09.3025 న శుభమ్ ఫంక్షన్ హాల్, అల్వాల ఎక్స్ రోడ్డు తిరుమలగిరి సాగర్ మండలం చిల్కాపురం గ్రామ వాస్తవ్యులుకీ.శే.యనమాల చిన్న మారయ్య వెంకటరమణ కుమారుడు చి"నరేష్ బాబు, చి"అనిత యొక్కవివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్ ఐ కమ్మంపాటి లక్ష్మీనారాయణ, గౌర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు కమ్మంపాటి వేణుగోపాల్, కమ్మంపాటి లింగయ్య, మధు, పిట్టల రామకృష్ణ,రావుల కోటేష్ యాదవ్, మన్నెం కోటి, బొమ్మిశెట్టి రామ లింగయ్య, పెద్దలు, యువత పాల్గొన్నారు



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని అనంతసాగర్ గ్రామం పరిధిలోని చిన్నరామయ్య తాండలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతతలభిస్తుందని తెలిపారు. అదేవిధంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,మండల పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,జిల్లా నాయకులు గణపురం బచ్చిరెడ్డి,మహేష్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం..

మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని కొండయ్య పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి,సంఘసంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహవిష్కరణను విజయవంతం చేయాలని చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,చీకటి అనే అంధకారం నుండి తన జాతి జనులను వెలుగులోకి ప్రసాదించి ఒక దిక్సూచిగా మారినటువంటి డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొండయ పల్లి గ్రామంలో ఆదివారం రోజు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కాబట్టి చౌడాపూర్ మండలంలోని దళిత, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.



# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల శాఖ ఆధ్వర్యంలో సేవా పక్షం లో భాగంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి సందర్భంగా ప్రవాస్- బూత్ స్థాయిలో మొక్కలు నాటు కార్యక్రమం జై కేసారం గ్రామ బూత్ నెంబరు 1,2,3,4, బూతులలో మొక్కలు నాటడం పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి గణంగా బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బత్తుల జంగయ్య గౌడ్ చింకని మల్లేశం యాదవ్ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ రాధారపు సత్తయ్య మందుల బీరప్ప పల్లె వెంకటయ్య మోటె నర్సింహ బండి మల్లేష్ అలకుంట్ల రమేష్ తాటి శ్రీనివాస్ రుద్రారం కిష్టయ్య అల్మాస్పేట గౌతమ్ చౌట సంపత్ కర్నాటి శివప్రసాద్ గౌడ్ బాలకృష్ణ శివ కొండూరు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహితాపూర్ కనకదుర్గ దేవికి 108 బోనాల సమర్పణ





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ నిత్య కుంకుమార్చన,పంచామృతాలతో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీగిరి పర్వతానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కనకదుర్గాదేవికి 108 బోనాలు సమర్పించారు.గ్రామస్తులందరీకి ఆయురారోగ్యాలు కలగాలని,కోరిన కోర్కెలు తీర్చేందుకు అమ్మవారికి బెల్లంతో చేసిన అరవన్నం పెరుగును నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్,ఉపాధ్యక్షులు వంగ మల్లయ్య, ప్రధానకార్యదర్శి శివనీతి అమరేందర్,కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి,మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం శాఖాపురం,సాయి బాబా ఫంక్షన్ హాల్ నందు నర్సింహుల గూడెం వాస్తవ్యులు అయినటువంటి కీ.శే పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,పల్ రెడ్డి లక్ష్మారెడ్డి,పల్ రెడ్డి శశిధర్ రెడ్డి,మందడి నరసింహ రెడ్డి,రవీంద్రా రెడ్డి,బుసిరెడ్డి కరుణాకర్ రెడ్డి,చామల సురేందర్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,శీలం సైదిరెడ్డి,షేక్ అబ్దుల్ కరీం మరియు నర్సింహుల గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# 25 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్ నోచుకోని అక్కరాజపల్లి సవరించాలన్న గ్రామ ప్రజలు

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ లభించకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 380 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నప్పటికీ ఒక్క ఎస్టీ కుటుంబానికి రిజర్వేషన్ కేటాయించడం గమనార్హమని మాల మహానాడు జిల్లా నాయకులు మంచినీళ్ల హరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.1996లో ఎస్సీ రిజర్వేషన్ కింద తాటి ఫోషయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. 2001లో బిసి మహిళా రిజర్వేషన్, 2006లో బిసి జనరల్, 2013లో ఎస్టీ, రిజర్వేషన్ 2019లో అల్ జనరల్ రిజర్వేషన్ కేటాయించబడింది.



1996 సంవత్సరం నుండి తర్వాత నుంచి ఎస్సీ వర్గానికి ఒక్కసారి కూడా అవకాశం రాలేదని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. 2013 లో 10 ఓట్లు కూడా లేని ఎస్టీ సామజిక వర్గానికి రిజర్వేషన్ కేటాయించినప్పుడు 380 ఓట్లు ఉన్న ఎస్సి సామజిక వర్గం మీద చిన్న చూపు ఎందుకుఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మా గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి. ఎన్నేళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలి. మాకు కూడా సమాజంలో సమాన హక్కులు అవకాశాలు పొందాలి. ఎస్సీ వర్గాలను రాజకీయంగా అణగదొక్కే పరిస్థితిని ప్రభుత్వం తొలగించాలి. ఒకవేళ సవరించని ఎడల పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తామని మా హక్కు మాకు రావాలనే మా డిమాండ్‌ను విస్మరించకూడదు అని మాల మహానాడు యువజన నాయకుడు మంచినీళ్ల హరి ప్రసాద్ హెచ్చరించారు.

# ఇస్రోజీవాడి గ్రామ నూతన జి పి ఓ గా రవి



కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ రెవెన్యూ అధికారిగా గ్రామ పరిపాలన అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా వీఆర్వోల స్థానంలో జిపిఓ లను నియామకం జరిగింది ఇస్రోజీ వాడి రవి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను నా పరిధిలో అయ్యే ప్రతి పనిని ప్రజలకు చేస్తాను నా సహకారం సేవ ప్రజలకు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా వైద్య శిబిరం

పారిశుధ్య సిబ్బందే నగర అభివృద్ధికి వెన్నెముక కమిషనర్ సుమన్ రావుసిబ్బంది ఆరోగ్యం కాపాడటం సమాజ భాధ్యత %-% డాక్టర్ దివ్య శంషాబాద్, సెప్టెంబర్ 25 (మన సాక్షి గొంతుక) స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమం కింద సఫాయి మిత్ర సురక్షిత్ శివర్ లో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది, ఆర్పీలు, నగర దీపికల కోసం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు వారికి అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. సుమన్ రావు మాట్లాడుతూ “పారిశుధ్య సిబ్బందే నగర పరిశుభ్రతకు, అభివృద్ధికి వెన్నెముక. వారే స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. అందుకే వారి ఆరోగ్యం కూడా మున్సిపాలిటీకి ప్రాధాన్యం. ఈ శిబిరం ద్వారా వారికి వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించడం మాకు సంతోషం కలిగిస్తోంది” అని అన్నారు.అలాగే డాక్టర్ దివ్య మాట్లాడుతూ“సమాజంలో పరిశుభ్రత కాపాడే సిబ్బంది ఆరోగ్యం కాపాడటం మనందరి భాధ్యత. నిరంతరం కష్టపడే వారికి నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చాలా అవసరం. ఈ శిబిరం ద్వారా వారికి ప్రాథమిక వైద్య పరీక్షలు చేయడం, అవసరమైన మందులు అందించడం జరిగింది” అని వివరించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ పరిధిలో

## “స్వచ్ఛత హి సేవ 2025” ఘనంగా నిర్వహణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియ :సెప్టెంబర్:25 హాలియా పురపాలక సంఘం పేరూర్ రోడ్ మైనర్ కెనాల్ నందు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘంలో “ ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్” స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చురుకైన భాగస్వామ్యం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత,




పచ్చదనం, ప్లాస్టిక్ రహిత పట్టణం బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి వారి ఉద్యోగానికి భద్రత కల్పించాలి

తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు: తీగల శ్రీనివాస్ రావు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల, 25 సెప్టెంబర్ 2025:ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న జరుపుకునే వరల్డ్ ఫార్మాసిస్ట్స్ డే సందర్భంగా, తెలంగాణలోని ఫార్మాసీ వృత్తిపరులను గౌరవిస్తూ, ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఔషధాలు అందించడంలో ఫార్మాసిస్టుల కీలక పాత్రను గుర్తించడం అత్యవసరమని తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తీగల శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రధానాంశాలు:ఫార్మాసిస్టులు కేవలం మందులు అందించడమే కాదు, రోగులకు సలహా, సరైన మోతాదు, మందుల పరస్పర ప్రభావాల పర్యవేక్షణ, నకిలీ మందుల నిరోధం వంటి బాధ్యతలు కూడా వహిస్తారు.ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఫార్మాసిస్టుల పని పరిస్థితులు, వేతనాలు, భద్రతపై ముఖ్య దృష్టి పెట్టాలి.ప్రజల్లో ఫార్మాసిస్టుల పాత్రపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం ప్రజల ఆరోగ్యం ఫార్మాసిస్టుల కృషిపై ఆధారపడి ఉంది. వారి సేవలు గౌరవించబడాలి. వృత్తి మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం మరియు పరిశ్రమల సహకారం ఉండాలని అన్నారు.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ దినోత్సవం సందర్భంగా ప్రతి ఫార్మాసిస్టుకు అభినందనలు తెలిపారు.



# మల్లాపూర్ డివిజన్ పరిధిలో మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా పనులు..ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి :

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజులుగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మెరుగైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిలో భాగంగామల్లాపూర్ డివిజన్ పరిధిలోనిఅన్నపూర్ణ కాలనీ ( ఈస్ట్ ) లో 10 లక్షల రూపాయలతో కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మెరుగైన భూగర్భడ్రైనేజీ వ్యవస్థ లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఇంకాఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ , డిజిఎం సతీష్ , మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

మొక్కలు నాటిన డాక్టర్ మనోహర్ రెడ్డి కదారి కల్పన యాదవ్చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్):భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని లక్కారం శివాలయం సమీపంలో 56,57 బూతులలో మొక్కలు నాటి పండిట్ దీన్ దయాల్ జి కి నివాళులు అర్పించడం జరిగింది.ఆయన భారతీయ జనసంగ్ అధ్యక్షుడు సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ జి 1940 లో జాతీయ విధులు అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారు.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య శాగ చంద్రశేఖర్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్ సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి కట్ట కృష్ణ సీనియర్ నాయకులు,ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి కడవేరు పాండు కదారి ఐలయ్య గుండెబోయిన వేణు అమృతం దశరథ గుర్రం రవీందర్ వంగాల రమాకాంత్ కానుగు కొండల్ ఆకుల శ్రీనివాస్ రెడ్డి అనంతరెడ్డి బి.రాజశేఖర్ బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్ గోపనబోయిన నరేష్ కనకాచారి ఇటికాల దామోదర్ రెడ్డి కంచర్ల వెంకట్ రెడ్డి జి వెంకట్ రెడ్డి కానుగు కె.శంకర్ జి .నరేష్ పి.నరేష్ సతీష్ యాదవ్ గణేష్ శివ చరణ్ పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025

## హుజురాబాద్ నియోజకవర్గానికి నిధుల వర్షం. ప్రణవ్ కృషితో 30 కోట్లు మంజూరు - యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట ప్రతినిధి) రాజు ఈ సందర్భంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కృషి, పట్టుదల ఫలితంగా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం హుజురాబాద్ పట్టణానికి రూ. 15 కోట్లు,జమ్మికుంట పట్టణానికి రూ. 15 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు.



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల యొక్క కష్టాలను చవిచూసిన వ్యక్తిగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, హుజురాబాద్ అభివృద్దె తన ధ్యేయమని పదేపదే స్పష్టం చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం గ్రామాల నుండి పట్టణాల దాకా ఉన్న మౌలిక వసతుల లోపాలను అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి సమస్యలను వారికి వివరించడం జరిగిందనీ, ఈ నిధుల మంజూరుతో హుజురాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీలలో నిలిచిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి కొన్ని మౌలిక సదుపాయాల పనులు వేగవంతం కానున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డుకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రణవ్ బాబు ధ్యేయమని తెలిపారు. అదే విధంగా, భవిష్యత్తులో కూడా మరింత ఎక్కువ నిధులు సమకూర్చడానికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా, ప్రజా సంక్షేమం కోసం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఎనలేని కృషి చేస్తున్నటువంటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు మరియు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేసింది మల్లు భట్టి విక్రమార్క

సూరం శెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిరలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేసింది మల్లు భట్టి విక్రమార్క అని స్పష్టం చేశారు. మధిర లో వంద పడకల హాస్పిటల్స్ ఆవశ్యకత గురించి అసెంబ్లీలో ప్రస్తావించి మా మధిర కి 100 పడకల హాస్పిటల్ కావాలని గట్టిగా మాట్లాడి శాంక్షన్ చేయించింది మల్లు భట్టి విక్రమార్కనే అని అన్నారు.పది సంవత్సరములు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాత హాస్పటల్ కి మరమ్మత్తుల గురించి పట్టించుకోలేదు,పెచ్చులు ఊడిపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని వంద పడకల హాస్పిటల్ భట్టి వంద పడకల హాస్పిటల్ కావాలని అడిగితే ఎలక్షన్లకు ముందు దానికి ప్రారంభించి బిల్డింగ్ కట్టి వదిలేశారు, ఆ బిల్డింగ్ కూడా కమల్ రాజు కమిషన్ల కోసం కట్టి వదిలేసినట్టుగా ఉంది.వంద పడకల హాస్పటల్లో మౌలిక వసతులు లేవు ఆపరేషన్ థియేటర్ లేదు మార్చురి లేదు వాటర్ సప్లై లేదు రోగులకు వైద్యం చేయటానికి సరైన వైద్య పరికరాలు లేవు వంద పడకల హాస్పిటల్ మేము నిర్మించామని భవనం కట్టి వదిలేస్తే అది పూర్తయినట్టు కాదు. సత్తుపల్లి, మధిర హాస్పిటల్స్ కమిషన్ ల కోసం కట్టి వదిలేశారు తప్పితే వాటి వసతులు పట్టించుకోలేదు. మల్లు భట్టి విక్రమార్క వంద పడకల హాస్పిటల్ కోసం ఆరు కోట్ల నిధులను విడుదల చేసి వైద్య పరికరాలు డాక్టర్లు వాటికి సంబంధించిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారుహాస్పటల్ త్వరలో ఎలాగో ప్రారంభమవుతుంది కాబట్టి అది తెలిసి తమ ఉనికి కోసం ప్రతిపక్ష పార్టీలు పాకులాడుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచడం జరిగింది ప్రజల మీద మమకారం ఉండబట్టే ప్రభుత్వం పది లక్షలకు ఆరోగ్యశ్రీ పెంచడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గత ప్రభుత్వంలో ఊరికి ఒకటి కూడా రాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని వందల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని తెలిసి అభివృద్ధిని చూసి ఓర్వలేని కమల్ రాజ్ ప్రతీది రాజకీయం చేసి కొత్త నాటకానికి తెరలేపి ప్రభుత్వాన్ని విమర్శించడం తప్పితే ప్రజలపై మమకారం లేదు 100 పడకల హాస్పిటల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కెసిఆర్ సొంత డబ్బులతో కట్టినవి కావు అది ప్రజల సొమ్ము అది కూడా తెలియని నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవడం ఉత్తమం అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోటా డేవిడ్ జింకల కోటేశ్వరరావు మొదలవారు పాల్గొన్నారు





## వెంకటాపురం గ్రామంలో చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన భీమా చెక్కులను ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందిన గేదెల యజమానులకు చెక్కులను వెంకటాపురం గ్రామానికి చెందిన దాసరి రామారావు 1,60,000, మరియు నారాయణపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డికి, 45000 చెక్కులను, మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మరియు పెద్దలు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిచ్చి రెడ్డి ఎర్రుపాలెం మండలం కెమిస్ట్ మరియు డ్రగ్గిస్టు మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి శీలం వెంకటరామిరెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు కళ్యాణ శ్రీనివాస రావు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాబు బూసుపల్లి వెంకటరెడ్డి రాజీవ్ గాంధీ దేవరకొండ శీను మేకల రమేష్( గ్రామీణ వైద్యులు) కంటు కృష్ణ దోమందుల నాగేశ్వరరావు సీతారామరెడ్డి బూసుపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ కళ్యాణమే లక్ష్యంగా ఆర్,ఎస్,ఎస్,

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఆర్,ఎస్,ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం మహేశ్వరి గార్డెన్ ప్రాంగణంలో నెక్కొండ విజయదశమి ఉత్సవాన్ని ఆర్,ఎస్,ఎస్ నెక్కొండ ఉపమండల శాఖ స్వయంసేవకులు ఘనంగా నిర్వహించారుకార్యక్రమానికి పరిపాటి ఇంద్రసేనారెడ్డి సంఘ్ చాలక్ లేదా కార్యవహ అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా గుండుజు ప్రసాద్ పాల్గొన్నారు ప్రధాన ఆహ్వానితులు ఆర్,ఎస్,ఎస్ వరంగల్ విభాగ్ ప్రచారక్ కడమంచి విఘ్నేశ్వర్ హాజరై బోధన చేశారుముఖ్య అతిథి గుండుజు ప్రసాదుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్,ఎస్,ఎస్ లాంటి స్వచ్ఛంద సంస్థ ప్రతి గ్రామానికి అవసరమని, ప్రతి ఒక్కరూ సంఘంలో చేరి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుముఖ్య వక్తగా కడమంచి విఘ్నేశ్వర్ మాట్లాడుతూ ఆత్మవిస్మృతి, అనైక్యత కారణంగా భారత్ అనేక శతాబ్దాల పాటు బానిసత్వంలోకి జారుకున్నదని గుర్తుచేశారు మన చరిత్రను తెలుసుకొని మన స్ఫూర్తిని మళ్ళీ మేల్కొలిపి ఏకాత్మత సాధించడం ప్రతి స్వయం సేవకుడి బాధ్యత అని తెలిపారు ఈ దిశగా 1925లో డా, హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని ప్రారంభించారని వివరించారుప్రతి రోజు జరిగే శాఖలో వ్యక్తి నిర్మాణం జరుగుతుందని అక్కడ నుండి దేశాన్ని ముందుకు నడిపించే సైనికులు నాయకులు దేశభక్తులు తయారవుతున్నారని అన్నారు సంఘం తన శతాబ్ద ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని 1975లో ఎమర్జెన్సీ సమయంలో స్వయం సేవకులు తీవ్ర హింసలు ఇళ్ల దహనం అరెస్టులు ఎదుర్కొన్నా వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు ఈ విధంగా సంఘం ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని వివరించారుఅలాగే ప్రతి స్వయం సేవక్ విశ్వకల్యాణం లక్ష్యంగా పర్యావరణాన్ని రక్షించడం కుటుంబ విలువులను కాపాడుకోవడం, నైతికంగా జీవించడం స్వదేశీ విధానాన్ని అనుసరించడం సామాజిక సమరసతను ఆచరించడం అనే ఐదు అంశాల్లో ఆచరణలో నిలిస్తే సమాజంలో మార్పు వస్తుందని దేశంలో శాంతి సుఖ సమృద్ధులు నెలకొంటాయని ఉద్బోధించారుఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఆర్ఎస్ చంగల రాజు, బొబ్బల ప్రతాపరెడ్డి, కొమురవెల్లి సతీష్, తాళ్లూరి లక్ష్మయ్య, పింగిలి మోహన్ రెడ్డి, కాసుల రత్నయ్య, నాయిని అశోక్, అంబాల రామ్ గోపాల్, దామచర్ల రామారావు, శ్రీరంగం సంపత్, రాంపల్లి రాజగోపాల్, సింగారపు సురేష్, పసుల అశోక్, జమ్ముల సుధాకర్ , కొయ్యడా అనిల్, జయప్రకాష్, తాళ్లపల్లి రమేష్, బోళ్ల రంజిత్, బోళ్ల శ్రీను, శ్రీకాంత్, కాసుల రంజిత్, లావణ్య శ్రీనివాస్, లావుడియాలపతి రాజు, రాగం రాజేందర్, అనిల్, రాము, మైదం శెట్టి కోటేశ్వర్, యాకాంబరం బాధ్యులు స్వయంసేవకులు మహిళలు, గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేశారు



## హుజురాబాద్ ప్రజలకు వరం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కృషితోనే 30 కోట్లుమంజూరు ఖబర్దార్ కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి/ రాజుకాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి.. హుజురాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల రూపాయల భారీ నిధులు కేటాయించింది. ఈ నిధులు రెండు మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు కేటాయించింది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసలా రామస్వామి పేర్కొన్నారు."ఈ నిధుల వెనుక వొడితల ప్రణవ్ బాబు కష్టమే ఉంది. ఆయన పట్టు, పట్టుదల లేకపోతే హుజురాబాద్‌కు రూపాయి కూడా రావు. ఆయన కృషే నేడు 30 కోట్ల రూపాయల వర్షం కురిపించింది" అని రామస్వామి స్పష్టం చేశారు.అయితే.. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం ప్రజల్లో పెద్ద నవ్వుల వర్షం కురిపిస్తున్నాయి."30 కోట్లు నేనే తెచ్చాను" అని ఆయన చెప్పుకోవడం చూసి%ౌ%వాసలా రామస్వామి ఘాటు వ్యంగ్యం వేశారు %–%అయ్యా, నిజంగా నువ్వే తెచ్చావా?అయితే ఆ 30 కోట్లు ఎక్కడ దాచావు?లేక 'కథ ఒకటే, వాస్తవం ఇంకొకటే' అనే సినిమాకి నువ్వే హీరోవా?సొమ్ము ఒకరి కష్టం %–% సోకు ఇంకొకరి నోటిమాట అనుకోవాలా?" అని ఎద్దేవా చేశారు.ప్రణవ్ బాబు కష్టానికి ఆయన క్రెడిట్ తీసుకోవడం అంటే%ౌ% వేరే ఎవరో విందు వడ్డించి, నువ్వు వచ్చి తినేసి, 'నేనే వండి పెట్టాను' అని చెప్పుకోవడమే!" అంటూ సెటైర్లు విసిరారు.హుజురాబాద్ అభివృద్ధికి ప్రజలు ప్రణవ్ కృషిని గుర్తించి, కౌశిక్ రెడ్డిని మాత్రం 'కామెడీ పీస్'గా గుర్తుంచుకుంటారని రామస్వామి తేల్చేశారు.



## టెక్స్ టైల్ పార్కులో ఉత్పత్తి ధరకే విక్రయాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులో వస్త్రాలను, దుస్తులను ఉత్పత్తి ధరకే వినియోగదారులకు అమ్మడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ ఏడి అన్నదేవర శ్రీనివాసరావు అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కు సాధారణ సదుపాయాల కేంద్రం (సి. ఎఫ్. సి)లో విక్రయ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం 50 ఎకరాల విస్తీర్ణంలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేసిందని తెలిపారు.ఇందులో తయారుచేసిన వస్త్రాలు, దుస్తులు,ఫ్యాషన్ ఉత్పత్తులు లాభం లేకుండా ఉత్పత్తి చేసిన ధరకే వినియోగదారులకు అమ్మడానికి ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ పార్కులో స్థలాలు పొందిన వారు తమ యూనిట్లను ప్రారంభించినట్టయితే మరింత మందికి ఇక్కడ ఉపాధి లభిస్తుందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఉపాధి పొందేందుకు ఈ ప్రాంగణంలోనే కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారు.టి. జి. ఐ. ఐ. సి.డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని మాట్లాడుతూ,టెక్స్ టైల్ పార్కు నిర్వహణ బాధ్యతలను తమ సంస్థకు అప్పగించినట్టయితే తమ నిబంధనలకు అనుగుణంగా దీన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం. గోపాలరావు,టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్,టీజీ ఐఐసీబి ఐలా సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. కే. డి. ప్రసాద్, పరిశ్రమల నిర్వాహకులు కే.కృష్ణమూర్తి, వేణు, రీజీమా,చిట్టిబాబు, శ్రవణ్ కుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆశపడితే మోసపోతారు జాగ్రత్త.. మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్





ప్రజా గొంతుక( పాపన్నపేట సెప్టెంబర్ 25) శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలి పారు. మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో గురువారం తెల్లవారుజామున కమ్యూనిటీ కనెక్ట్ ద్వారా ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీలు నిర్వహించి.. శాంతిభద్ర పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 100 మంది పోలీసులతో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సరైన పత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. తనవి కానిపై ఆశపడితే మోసపోతారని, సమాజంలో వివిధ రకాల మోసాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి తో పాటు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలతో యువతను పెడతారి పెట్టిస్తున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాగే బాలికలను ప్రేమ పేరుతో మోసాలు చేసే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, మెదక్ టౌన్ సిఐ మహేష్ తో పాటు ఎస్ఐలు శ్రీనివాస్ గౌడ్, శంకర్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ ,సత్యనారాయణ, హైమద్, నరేష్ పాటు స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 25) మంజీరా నదికి భారీ వరదలు వస్తున్నందునా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ....సింగూరు ప్రాజెక్టు నుంచి 80వేల క్యూసెక్కుల మేరా దిగువకు నీటిని విడుదల చేయడంతో మంజీరా ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు.మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు నదికి భారీగా వరద వచ్చే అవకాశం ఉన్నందున రైతులు, మత్స్యకారులు, పశుకాపరులు నదిలోకి వెళ్ళవద్దని పేర్కొన్నారు.వనదుర్గా ప్రాజెక్టు వద్ద వరద తీవ్రంగా ఉన్నందునా ఏడుపాయలకు వచ్చే భక్తులు అటువైపు వెళ్ళవద్దని సూచించారు.వర్షాలకు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏదైనా సమస్య ఉంటే పాపన్నపేట ఎస్సై 8712657920 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.



# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

చౌటుప్పల కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్): స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం నందు సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిశుద్ధ కార్మికులకు అందరికీ దుస్తువులు, రెయిన్ కోట్ లు , కమిషనర్ జి వెంకట్ రా%శీ% రెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని చౌటుప్పల్ పట్టణానికి మంచి పేరును ఆశిస్తున్నానని తెలియజేస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి జూనియర్ అసిస్టెంట్ రవీందర్, వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మెప్మా టిఎంసి కవిత, జవాన్ నరసింహా అంజయ్య పారిశుద్ధ్య విద్యుత్ వాటర్ సప్లై విభాగం కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.

# వంద పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలి









మదుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో నిర్మించిన 100 పడకల హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మధిర మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వంద పడకల హాస్పిటల్ నుండి మధిర పట్టణంలోని పాత హాస్పటల్ వరకు పాద యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 100 పడకల హాస్పిటల్ ని వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎందుకు హాస్పటల్ ని ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలతో బాధపడుతూ ఖమ్మం మరియు విజయవాడ సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకత్వం గుర్తించి వారి సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వానికి తెలియజేసి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మండలంలో అనేకచోట్ల వైరల్ జ్వరాలతో యాక్సిడెంట్లు భారిన పడిన రోగులు గుండె మరియు ఊపిరితిత్తులు మహిళల సమస్యలు పిల్లల ఆరోగ్య సమస్యలు డయాలసిస్ సమస్యలతో సతమతమవుతున్న రోగులకు అందుబాటులో ఉన్న హాస్పటల్ ను ప్రారంభించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు? ఏమైనా ప్రాథమిక అవసరాలు ఉంటే డాక్టర్లను కేటాయించాల్సి ఉంటే ఇంకా నిర్మించాల్సిన ఏర్పాటు చేయాల్సిన పరికరాలు ఉంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క తన సొంత నియోజకవర్గంలో ఉన్న హాస్పటల్ పై ఎందుకు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హాస్పిటల్ ప్రారంభించాలని చేస్తున్న ఆందోళనకారులపై విమర్శలు చేయడం కాదని వెంటనే హాస్పిటల్ ప్రారంభిస్తే పేద మధ్యతరగతి సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుందని ఆ విషయంపై దృష్టి సారించాలని తెలియజేశారు. రాజకీయ కక్షలు రాజకీయ విభేదాలతో అభివృద్ధి ముందుకు నడవదని ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు నాగేశ్వరరావు దివ్వెల వీరయ్య మంద సైదులు పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు గౌరరాజు ధనలక్ష్మి పుచ్చకాయల కిషోర్ పెంటి వెంకట్రావు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# హుజురాబాద్ ప్రజల పక్షాన అసెంబ్లీలో గలం వినిపించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతం



ప్రజా గొంతు గా న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు బిఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ జమ్మికుంటమండల నాయకుడు వజ్జ పెల్లి రాజు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిలుస్తున్నాడని అన్నారు అభివృద్ధి కోసం 1000 కోట్లు ఇవ్వాలంటూ గతంలోనే అసెంబ్లీలో హుజురాబాద్ ప్రజల తరఫున తన గొంతు వినిపించిన నాయకుడని అన్నారు ప్రజల క్షేమం కోసం నిత్యం కష్టపడతు ఇలాంటి సమస్యలు ఎదురైనా ముందుండి ఆ సమస్య పరిష్కరించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు అని అన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సుదర్శన హెూమం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 25: మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికిందలాపూర్ స్వయంభోగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుదర్శన హెూమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు ఆలయ వేద పండితులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సుదర్శన హెూమం కార్యక్రమానికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి



వలిగొండ ప్రజా గొంతుక ఈనెల 28న దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యలను లెక్కచేయకుండా భవిష్యత్ తరాల కోసం బ్రిటిష్ ముష్కరులను ఎదిరించి విరోచిత పోరాటాలు చేసివీరమరణం పొందిన భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు గురువారం మండల పరిధిలోని దుప్పల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు యువత పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దేశానికి ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను చెడు అలవాటులను విడనాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కట్ట యాదగిరి మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసిమాచారి సుద్దాల సాయికుమార్ సిపిఐ నాయకులు కావిడి సుధాకర్ నూతన గ్రామ శాఖ అధ్యక్షులు మెట్టు లక్ష్మీనారాయణ బాలగోని రాజు పూడూరు అశోక్ కన్నబోయిన పృధ్వీరాజ్ ఎర్ర కిరణ్, సిరబోయిన శంకర్ ఎర్ర వినయ్ అంతటి గ్రామం ఎల్లంకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో,శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 25:మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ మరియు తుపాకులపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సాకారంతో మంజూరైనా మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ యువజన నాయకుడు మంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్దిదారులులకు అందించడం జరిగింది. కుమ్మరి పద్మ భర్త యాదగిరి 60,000 యావపురం కృష్ణ తండ్రి నర్సయ్య, 60,000 , నిమ్మల. శివయ్య తండ్రి అంజయ్య 60,000 కుటుంబాలకు మంచ శ్రీరామ్ మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో నాయకులు కర్నాల సత్యనారాయణ రెడ్డి, బొల్లాబోయిన నర్సింలు, మంచ నర్సింలు, పిట్ల శేఖర్, గాంతి మల్లేష్, శంకరయ్య, నర్సంలు, దప్పు లక్ష్మణ్, వెంకటేష్, కుమ్మరి సాయిలు, గోసు రవి, మంచి రమేష్, మంచి కుమార్, కాషా రాములు, నిమ్మల చంద్రశేఖర్,రమేష్, యెషం కృష్ణ, అంజయ్య, రమేష్, అశోక్,కిరణ్, యెర్కాలి.ఎల్లయ్య,గణేష్,నాగరాజు, రాజు,వెంకటేష్, జి.మహేష్,శ్రీకాంత్, రమేష్,వెంకటేష్, ఎల్లం,శ్రీకాంత్,నరేష్,చింటూ, వినోద్,సిద్దిరాములు,స్వామి, ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్): హయత్ నగర్ ఎస్ఎన్ఆర్ కళా కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ పట్టణం లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ డైరెక్టర్ కామిశెట్టి చంద్రశేఖర్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.అదేవిదంగా మండలం లోని ఖైతపురం గ్రామంలో ముత్యాలమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మునుగోడు నియోజకవర్గం సమన్వయస కర్త పబ్బు రాజుగౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, ఖైతాపురం మాజీ సర్పంచ్ లు గోపి సుధాకర్,గుడ్డేటి యాదయ్య,మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్,కందకట్ల వెంకట్ రెడ్డి తగరం జగన్,వెంకటేశం నాగరాజు ఎల్లయ్య నరహరి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025



## పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి.. నివాళులర్పించిన బిజెపి మండల్ అధ్యక్షులు యాదేశ్

మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని సేవా పక్వాడ్ మండల కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడ్ కన్వీనర్ కే అనంతయ్య గౌడ్ మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షులు తెల్లమల్ల యాదిష్,బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ డబిల్ గూడ సర్పంచ్ బుగ్గని శంకర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు,మాధవ్ గుత్తి రాజు,ప్రకాష్ మంత్రి కర్ణాకర్ బాబు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు అని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదేశ్ తెలియజేశారు





## శ్రీగిరి పర్వత కనకదుర్గ దేవికి 108 బోనాల సమర్పణ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ నిత్య కుంకుమార్చన,పంచామృతాలతో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీగిరి పర్వతానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కనకదుర్గాదేవికి 108 బోనాలు సమర్పించారు.గ్రామస్తులందరీకి ఆయురారోగ్యాలు కలగాలని,కోరిన కోర్కెలు తీర్చేందుకు అమ్మవారికి బెల్లంతో చేసిన అరవన్నం పెరుగును నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్,ఉపాధ్యక్షులు వంగ మల్లయ్య, ప్రధానకార్యదర్శి శివనీతి అమరేందర్,కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి,మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## త్రిమూర్తి సీడ్స్ వారి రైతు అవగాహన సదస్సు



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండలం,కమ్మ గూడెం స్టేజ్ దగ్గర రైతు రాధారపుమహేషగ్రామం తుమ్మలగూడెం మండలం రామన్నపేట వ్యవసాయ పొలంలో ఐదు ఎకరాలు త్రిమూర్తి సీడ్స్ వారి 5786 రకం సాగు చేశాడు ఎక్కువ పిలకలు మంచి దిగుబడి రావడంతో కంపెనీ ప్రతినిధులు జిఎం ముక్క నాసర్ రెడ్డి, డిస్టిక్ ఇంచార్జ్ మల్గ మధు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ త్రిమూర్తి సీడ్స్ 5786 రకం చాలా బాగుంది అని ఒక్కొక్క కంకి సుమారు 400 వరకు గింజలు ఉన్నాయని ఎకరాకు 45 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశభావ%శీ% వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా రైతులని కంపెనీ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు. రామన్నపేట మాజీ ఎంపీపీ పూసల బాలమణి బాల నరసింహ, మార్కెట్ డైరెక్టర్ సిద్ధ గొని వెంకటేష్, గర్దాస్ సురేష్ సత్యనారాయణ మల్లేశం లింగారెడ్డి నరసింహ దానేష్, డీలర్ రైతు ఆగ్రోస్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు..



## ఎంబిబిఎస్ సాధించిన పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

గండీడ్ సెప్టెంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కామారం నవనీత అనే అమ్మాయి నీట్ మొదటి దశలో ఎంబిబిఎస్ సాధించి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అమ్మాయి వాళ్ళ కుటుంబం పేదరికంతో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వాళ్లది కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు ప్రస్తుతం పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నారు.గండీడ్ మండల కేంద్రంలో ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి జిల్లా మరియు వివిధ మండలాల నాయకులు అమ్మాయిని ఈరోజు సన్మానం చేసి 31 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అమ్మాయి మాట్లాడుతూ నేను వైద్య విద్యలో రాణించిన తర్వాత పేద ప్రజలకు సేవ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ అమ్మాయిని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు అందరు కూడా బాగా చదువుకోవాలని ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు విద్యావంతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఉమ్మడి గండీడ్ మండలం మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకటరాములు, మధు గౌడ్,అంబెద్కర్ సంఘం మండల అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, ఎంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి జె.వివేకానంద్, కొడంగల్ నియోజకవర్గ అంబెద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగల్ల కృష్ణ మౌర్య, లెక్చరర్ ర్యాకం కేశవులు, మరికల్ వెంకట్రాములు, చాకలి శ్రీనివాస్, మైసగల్ల రాము రావణ్ ధర్మ, టీచర్ గోపాల్, జనార్ధన్, శంకర్, కేశవులు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరైన చిలుముల సువాసిని రెడ్డి,బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 25:మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు కూతురు ప్రత్యూష సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్, నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ నాయకులు బండారి ముత్యాలు, బండారి యాదగిరి, బండారి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్,పిల్లి నరేష్, పిల్లి అంజయ్య,గొల్లపల్లి పెద్ద నరసన్న, మంగలి శ్రీను, బండారి సాయి కిరణ్, బండారి శ్రీకాంత్, గాండ్ల దాసు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రోజురోజుకీ కోలాన్ గూడాలో.. గ్రూప్లో వారిగాకాంగ్రెస్‌పార్టీలోచేరిక

బిజెపి బీఆర్ఎస్ పార్టీ నుండి రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వైన్యం ఆందోళనలో.. బిజెపి టీఆర్ఎస్ పార్టీ నాయకులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడ గ్రామంలో... బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ నుండి గత వారం రోజుల నుండి ఒక్కొక్కరిగా మొదలుకొని గ్రూపులు వారిగా తయారై... పూర్తిగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం చర్చనీయాంశంగా మారింది... అసలు గ్రామంలో ఏం జరుగుతుంది... నాయకులకు కార్యకర్తలకు.. పార్టీలలో తగిన గౌరవం దక్కకపోవడంతో.. పార్టీలు వీడి కాంగ్రెస్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరడం మొదలుపెట్టారు కాంగ్రెస్ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సలీం, యూత్ అధ్యక్షుడు బండ మహేందర్, బండ రాజు, బండ కృష్ణయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోకి వేల్పురి లక్ష్మయ్య వేల్పూరి శ్రీశైలం బండ రాము ఆదర్ల ప్రేమ్ కుమార్ వేల్పురి శివ మరియు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు



## మహేశ్వరం ఏఈ చక్రపాణిని సన్మానించిన దత్తు నాయక్

మహేశ్వరం ప్రగతి నగర్ కాలనికి ట్రాన్స్ఫారం మంజూరు చేసినందుకు మహేశ్వరం ఏ ఈ చక్రపానికి ఘనంగా సన్మానించిన కాలనీవాసులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకులు దత్తు నాయక్ మాట్లాడుతూ...కరెంట్ లోవల్టేజ్ సమస్యతో మహేశ్వరం ప్రగతి నగర్ కాలనీ కి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణి కి సన్మానం చేస్తున్న కాలనీవాసులు.మహేశ్వరం మండల కేంద్రం లో ప్రగతి నగర్ కాలనీ లో చాలా కాలంగా కరెంటు లోవోల్టేజ్ తో బోర్ మోటర్లు, ఇంటికి సరిపడా కరెంటు లేకపోవడం వలన అనేక తీవ్రమైన ఇబ్బందికి గురి కావడం జరిగింది. తీవ్రమైన మానసిక ఇబ్బంది పడుతున్న ప్రగతి నగర్ కాలనీవాసుల వారికి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణికి ధన్యవాదములు తెలియజేస్తూ సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ట్రాన్స్ఫారం రావడానికి సహకరించిన గ్రామ పెద్దలు మాజీ సర్పంచి కర్రోల ప్రియాంక రాజేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బీ దత్తు నాయక్ , సీతారామ సీతారాం నాయక్, రవీందర్ రెడ్డి, సురేష్, శేఖర్ లక్ష్మణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు




## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని పోరాడినందుకు అక్రమ కేసులు - శ్రీరాములు అందెల

మల్లాపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ లో శ్రీరాములు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఒక వర్గం వారిని తీసుకువచ్చి వారికి ఇండ్లను కేటాయించడంపై రెండు సంవత్సరాల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికులకే ఇండ్లను కేటాయించాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు స్థానిక ప్రజలతో కలిసి నాడు పోరాటం చేసినందుకు శ్రీరాములుతో పాటు బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు మహేశ్వరం మండల కేంద్రంలోని జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు పేషీ కోసమై జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల వల్ల నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని...భారతీయ జనతా పార్టీ నాయకులకు కేసులు కొత్త కావు అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని...ఆ పోరాట కారణంగానే ఇటీవల స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హయాంలో శంకుస్థాపన చేశారని నేటికీ ఆ పనులు పూర్తి కాలేదని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ అశోక్ , బిజెపి నాయకులు మాధవ్, యాదయ్య గౌడ్, మండల్ ఈశ్వర్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాదారం రమేష్ గౌడ్, రామకృష్ణ, యాదయ్య, మంత్రి కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, ముయ్యడా శివకుమార్ పేషీకి హాజరు కావడం జరిగింది.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:25నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హలియమున్సిపాలిటీ బస్టాండ్ వద్ద దుర్గామాత అన్నపూర్ణ దేవి అలంకరణలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం24.09.2025 న నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అన్నదాతగా కుక్కడాల చంద్రమౌళి యొక్క జ్ఞాపకార్థం వారి కుమారుడు కుకడాల సాయి ప్రకాష్ అన్నదాతగా వ్యవహరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేసిన భానుప్రకాశ్..

ఇద్దరు బాధితులకు సకాలంలో రక్తం అందజేత..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేసిన భానుప్రకాశ్..ఇద్దరు బాధితులకు సకాలంలో రక్తం అందజేత..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్ సిద్దిపేట్ ప్రభుత్వ వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సిద్దిపేట్ కు చెందిన స్వాములపల్లి భానుప్రకాష్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని, మెదక్ జిల్లా నార్సింగ్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై కొల్లుగారి నరసింహ కు బి పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్సల నిమిత్తమై పది మంది వరకు వివిధ గ్రూపుల రక్తము కోసం సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరం రక్తుదాతల సహకారంతో అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.నేటి సమాజంలో ఇప్పటికి రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని,కొన్ని సందర్భాల్లో బాధితుల కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికీ ముందుకు రావడం లేదని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 కు పంపించాలని అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్ సిద్దిపేట్ ప్రభుత్వ వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సిద్దిపేట్ కు చెందిన స్వాములపల్లి భానుప్రకాష్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని, మెదక్ జిల్లా నార్సింగ్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై కొల్లుగారి నరసింహ కు బి పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్సల నిమిత్తమై పది మంది వరకు వివిధ గ్రూపుల రక్తము కోసం సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరం రక్తుదాతల సహకారంతో అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.నేటి సమాజంలో ఇప్పటికి రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని,కొన్ని సందర్భాల్లో బాధితుల కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికీ ముందుకు రావడం లేదని అన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 కు పంపించాలని అన్నారు.



# కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ను జయప్రదం చేయండి

సిపిఎం చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) :చౌటుప్పల్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల్ మరియు నారాయణపురం మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో రాస్తారోకోలు ఎమ్మార్వో ఆఫీస్ లో ముందు ధర్నాలు ఆర్డిఓ ఆఫీస్ ధర్నాలు అట్లాగే ఎమ్మెల్యేలు ఎంపీల దగ్గరికి వెళ్లిన ప్రయోజనం కనిపించట్లేదు ముఖ్యంగా ఈ త్రిపుర అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ త్రిపుర అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని మనం ఏదైనా గురవి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అందుకని ఈనెల 27న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను వెంటనే మార్చాలని పేద రైతుల భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తాము ఈ ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి. గుంటోజు శ్రీనివాస చారి. నారాయణపు రం సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి. సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి. సిపిఎం సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నర్సిరెడ్డి. సిపిఎం చౌటుప్పల నారాయణపురం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు. చింతకాయల నరసింహ ఐతరాజు గాలయ్య. మండల నాయకులు ఆదిమూలపునందీశ్వర్ బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు




# -దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండగ ప్రశాంత కరమైన వాతావరణంలో జరుపుకునే విధముగా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలి.

-పోలీస్ అధికారులతో నిర్వహించిన నెల వారి సమీక్షా సమావేశంలో - జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా గొంతుక): దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ప్రోగ్రామ్స్ జరుగుతున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, దసరా పండగను ప్రజలు మంచి వాతావరణంలో జరుపుకోవడానికి అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాల యంలోనీ సమావేశ హల్ నందు జిల్లా ఎస్పీ గారు ఈరోజుపోలీసుఅధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వ హించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతిని పరిశీలించారు.నేర సమీక్షాస మావేశంలో భాగంగా దసరా నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలను పురస్కరిం చుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు.అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతితో ఇందిరమ్మ గృహ పథకానికి వచ్చే ఇసుక రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల ని అన్నారు.గంజాయి, ఇతర మారక ద్రావ్యాల నిర్మూల నలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు.గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగు పరచాలని, లాక్ వేయబడిన ఇండ్లను ముందగా గుర్తించి నైట్ బీట్ లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. షీ టీం ద్వారా ఈవ్ టిజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని, సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితు లకు హెూల్డ్ చేసిన అమౌంట్ రి ఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయా కేసులలో పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని, యు ఐ కేసులను తాగించాలనిఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదా లు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ ఆఫీసర్స్ కు అన్ని రకాల డ్యూటీస్ అలర్ట్ చేస్తూ, జిల్లా నారిశక్తిని సమర్థత%శీ%గా నడిపిం చాలని అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ ఆఫీసర్స్ కు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతిఒక్క ఎస్సై నిత్యం వారి వారి హెడ్క్వార్టర్స్ లోనే ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అదేశించారు.ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ కె. శంకర్ గారు, డి.ఎస్పీ. శ్రీ వై. మొగిలయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆర్. రవి, పి.సి.ఆర్. ఇన్స్పెక్టర్ వి. సంపత్, అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు, టంగటూరి శ్రీను, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# మద్యం పాలసీ రిజర్వేషన్ పై జిల్లా కలెక్టర్. సమీక్షా

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణ నూతన మద్యం పాలసీ (2025-27 )లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 05 ఎస్సీ సామాజిక వర్గానికి, 02 ఎస్టీ సామజిక వర్గానికి మరియు 07 బిసి గౌడ కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి సతీష్ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాజేడు లో ఎంబీబీఎస్ సీటు సాధించిన తెల్లం నవ్య జ్ఞాపిక

ఎం ఎల్ ఏ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా సన్మానం వెంకటాపురం సెప్టెంబర్ (25) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వాజేడుకి చెందిన గిరిజన రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన తల్లాడి నవ్య జ్ఞాపిక ఎంబిబిఎస్లో సీటు సాధించి ఏజెన్సీ ప్రాంతానికి ప్రతిష్ట తెచ్చారు. ప్రాథమిక విద్యను వాజేడు మండలంలోని శ్రీరామ్ నగర్ ఆశ్రమ పాఠశాలలో పొందిన ఆమె పట్టుదలతో వైద్య విద్యలో అడుగుపెట్టడం గిరిజన ప్రాంతానికి గర్వకారణమైంది. నవ్య జ్ఞాపిక విజయాన్ని పురస్కరించుకుని గురువారం భద్రాచలం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆమెను సన్మానించారు. మారుమూల ప్రాంతం నుండి మెడికల్ సీటు సాధించడం నవ్య జ్ఞాపిక కష్టపడి చదవడం మరియు తల్లిదండ్రుల త్యాగం, అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల నాయకులు విక్రాంత్, మాజీ జెడ్పిటిసి తల్లాడి పుష్పలత, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూరు (సెప్టెంబర్ 25) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్యక్షుడుగా, భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతావాది సిద్ధాంతకర్తగా, భారతీయ జనతా పార్టీ హైందవ సిద్దాంతకర్తగా చిన్నతనం నుంచి దేశం కోసం, ధర్మం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, దేశ ప్రజల ఐక్యత కోసమే అహర్నిశలు పనిచేసి తన ప్రాణాన్ని త్యాగం చేయడం జరిగినదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఆత్మకూరు బస్టాండ్ ఆవరణలో దీన్ దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ జన సంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకాత్మత మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిపిన వ్యక్తి దీన్ దయాల్ అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తారతీంలో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు యువతకు ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షులు ఇర్సాడ్ల సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, బూర దశరథం, కుక్కల కుమారస్వామి, గుండె బోయిన రఘుపతి, టెంకురాల రామారావు, పెరుమాండ్ల కొర్నేలు, బరపట్ట శ్రీశైలం, కోగిల కొమరయ్య, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025

# ముగిసిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు

జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నికజాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్ పాషా తొలిసారి ఎంపికహర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు ప్రజా గొంతుక న్యూస్





సెప్టెంబర్ 25 కొత్తగూడెం : ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాలపాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితిసభ్యులుగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు.



## గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన...

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా గొంతుక ):ఇటీవల వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాల్లో గద్వాల పట్టణం గంజిపేట కాలానికి చెందిన గణేష్ తనయుడు బి. సిద్దార్థ్ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు గాంధీ మెడికల్ కాలేజీలో సీటు సాధిం చాడు.ఈ సందర్భంగా గంజిపే టలోనే మొట్టమొదటిసారి ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థి సిద్దార్థ్ ను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విద్యార్థి సిద్దార్థ్ ను సన్మానించారు. మిఠాయి తినిపించి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.అదే విధంగా గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సిద్దార్థ్ ను హార్దిక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లా డుతూ..తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని కష్టపడి చదివి మెడిసిన్ లో సీటు సాధించడం అభినందనీ యం. నీ విజయం ఎందరో యువ తకు పూర్తిగా నిలవాలని సూచి చారు. భవిష్యత్తులో పేద ప్రజలకు వైద్య సేవలు అందజేసి ఈ ప్రాంతా నికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జి . వేణుగోపాల, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి దౌలు మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, ఆలయం కమిటీ డైరెక్టర్ మధుమతి, నాయకులు కురుమ న్న, నాగన్న, జగదీశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## చలో ఉద్యమకారుల చైతన్య యాత్ర

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్): చలో ఉద్యమకారుల చైతన్య యాత్ర తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందునతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 584 మండలాల లో ఉద్యమకారుల చైతన్య యాత్రను ఈనెల 13 న ఎల్బీనగర్ చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహం వద్ద ప్రారంభించి రాష్ట్రంలోని 584 మండలాలలో ఉద్యమకారులను ఏకం చేయాలని అందులో భాగంగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరియు వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలను పూర్తిచేసుకుని ఉమ్మడి హైదరాబాదులో ఆదివారం రోజున ఉదయం 8:30 గంటలకు ఈసీఐఎల్ లోని అంబేత్కర్ విగ్రహం నుండి కీసరలోని మహాశివుని ఆలయంవరకు ఈ చైతన్య యాత్ర కొనసాగుతుందని ఈ చైతన్య యాత్రలో ఉద్యమకారులు వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయాల నీ ప్రతి ఉద్యమకారుడు తమ తమ మండలాలలో ఉద్యమకారులంతా ఐక్యతను చాటాలని ఈ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీల లో250 గజాల ఇంటి స్థలాలు 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని మరియు మా డిమాండ్స గుర్తింపు కార్డులు ఇచ్చి గుర్తించి ఆర్టీసీ బస్సులలో ట్రైన్లలో ఉచిత సౌకర్యం కల్పించి పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంరాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందుపర్వేదుల గ్రామ వాస్తవ్యులు అయినటువంటి జూలకంటి జైపాల్ రెడ్డి -కళమ్మ యొక్క కుమారుడు జూలకంటి శేఖర్ రెడ్డి రాణి ఆహ్వానం మేరకు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులు షర్మిల మరియు లోకేష్ రెడ్డిలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,జూలకంటి కరుణాకర్ రెడ్డి-శివమ్మ,ఆదిరెడ్డి,చామల సురేందర్ రెడ్డి,శీలం సైదిరెడ్డి,సుధాకర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,రమావత్ బాబు నాయక్,మంగ్తా నాయక్ మరియు పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## "గుడి కో జమ్మిచెట్టు" కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో... రావిరాల,జనాయగూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా "గుడికో జమ్మిచెట్టు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గుడి ఆవరణలో జమ్మి చెట్టు మొక్కను నాటిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి..ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మాజీ ఎంపీ సంతోష్ ప్రారంభించిన గుడికో జమ్మి చెట్టు ఇది ఒక మంచి కార్యక్రమం అని, దసరా రోజు పూజ చేసి జమ్మి ఆకులు పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం మన ఆచారమని, ఈ సాంప్రదాయాన్ని మనం ముందు తరాలకు అందించడంలో భాగమే గుడికో జమ్మి చెట్టు నాటడం అన్నారు, ఈ కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి.. నివాళులర్పించిన బిజెపి మండల అధ్యక్షులు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 25) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవిత సారాన్ని గుర్తు చేశారు., "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ స్థాపకులలో ఒకరు. ఆయన జీవితం ఏకత్వం, మానవతా భావన, అంత్యోదయ సిద్ధాంతాల స్పష్టమైన ప్రతీక. విద్యార్థులు, యువత మరియు ప్రజల జీవితాలను మార్గదర్శకంగా మార్చిన ఆయన సిద్ధాంతాలు, సూత్రాలు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ఇస్తాయనిపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ విద్యారంగంలో చేసిన సేవలు, సామాజిక సదుపాయాల పట్ల ఆయన ఇచ్చిన దృష్టి, మానవతా సూత్రాలపట్ల ఆయన ప్రతిబద్ధతపై ప్రత్యేకంగా స్పష్టంగా చెప్పారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ఆలోచనలు, సమాజంలోని అసమానతల నివారణకు మార్గం, అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, యువర్ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు బాసాని నవీన్ గొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాద మృతుల వారసులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు

డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో సింగరేణి, గుర్తింపు సంఘం ఒప్పందం ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 25 కొత్తగూడెం: సింగరేణి గనుల్లో ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల పట్టభద్రులైన



వారసులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (డీసీఎల్సీ) కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సింగరేణి యాజమాన్యం మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గని ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో టెక్నికల్ డిగ్రీ అర్హత ఉన్న వారసులు లేనప్పుడు మాత్రమే ఏదైనా ఇతర డిగ్రీ ఉన్నవారు గ్రేడ్-3 క్లర్క్ పోస్టుకు అర్హులు. సంస్థలో గ్రేడ్-3 క్లర్క్ పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత ఉన్న వారసులు పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులో నియామకం కల్పిస్తారు. పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారికి జనరల్ అసిస్టెంట్ (కేటగిరీ-1) పోస్టును కేటాయిస్తారు.గతంలో ఈ తరహా అభ్యర్థులకు కేవలం జనరల్ అసిస్టెంట్ పోస్టు మాత్రమే దక్కేది. 2009 సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలు, డిప్లొమాలు, ఐటీఐ పూర్తి చేసిన వారికి మాత్రమే వారి విద్యార్హతలకు తగిన పోస్టులు ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ఇతర డిగ్రీలు ఉన్న వారికి కూడా క్లరికల్ పోస్టులు కల్పించాలని గుర్తింపు సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ కొత్త ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పంద ప్రక్రియలో భాగంగా జూన్ 27న డైరెక్టర్ (పా) స్థాయి సమావేశంలో చర్చలు జరిగాయి. సంస్థ సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 5న సింగరేణి ప్రధాన కార్యాలయంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం మధ్య ద్వైపాక్షిక ఒప్పందం జరిగింది. అనంతరం డీసీఎల్సీ సమక్షంలో జరిగిన చర్చల తర్వాత ఈ తాజా త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎల్సీ బిశ్వ భూషణ్, సింగరేణి తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జీఎంలు వై. రఘురామి రెడ్డి, కవితా నాయుడు, టి. వెంకటరామి రెడ్డి, డి. వెంకటేశ్వర్లు, రవి బొజ్జా, అలాగే గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం. రంగయ్య, కె. వీరభద్రయ్య, ఎం. సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి. రావు పాల్గొన్నారు.





## సద్దలోనిపల్లి గ్రామ యువ నాయకులు బిజెపి పార్టీలో చేరిక...

- మహబూబ్నగర్ ఎంపీ.డీకే.అరుణమ్మ సమక్షంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల%శీ% సద్దలోనిపల్లి గ్రామ యువ నాయకులు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మ సమక్షంలో బిజెపి పార్టీలో సద్దలోనిపల్లి గ్రామ యువ నాయకులు 30 మంది చేరారు. మరియు జాతీయ పార్టీ అయిన బిజెపి పార్టీలో నరేంద్రుడు చేపట్టిన పథకాలు ముందు భవిష్యత్తులో బిజెపి పార్టీతోనే సాధ్యమ ని భావించి, పార్టీలో చేరినట్లు తెలుస్తోం ది.ఈ కార్యక్రమంలో గవుళ్ళ కర్రెన్న నరసింహులు, ఉత్తనూరు కృష్ణయ్య, గవుళ్ళ నరసింహులు, కృష్ణంరాజు, బంట్రోతు లావన్న, బోయ భాస్కర్, అడవి రావులచెరువు దరిసెల్లి, గుడిసె శంకర్, గిరిని జయన్న,గౌవుల శేషు,గొల్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులవేతనాలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

టి ఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపిన టి ఆర్ పి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 25)సూర్యాపేట: ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద గురువారం అవుట్సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆరు నెలలుగా వేతనాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు అన్నెపర్తి రాజేష్,కుంభం నాగరాజు,టి ఆర్ పి నాయకులు చాంద్ పాషా,బొల్లె సైదులు,మీర్ అక్బర్,ఆవుల అంజయ్య,పెద్దబోయిన జానకి రాములు, బడుగుల నాగార్జున యాదవ్,సురేష్, గుంటూరు విజయ్, వల్లాల బుచ్చయ్య,సుమన్, మామిడి ఉదయ్,సోమేశ్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ 25 09 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో దుర్గ భవాని సేవాసమితి ఆధ్వర్యంలో వెంకటేశ్వర ఆలయంలోనెలకొల్పిన దుర్గా దేవి మంటపంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు కాత్యాయిని అవతారంలో ప్రత్యేకపూజలు అభిషేకాలు అర్చనలు గ్రామ పురోహితులు గిరీశ్వర శర్మ వేదమంత్రాల మధ్య ఘనంగా జరుపుతున్నారు.ఈ కార్యక్రమంలో దుర్గ భవాని సేవా సమితి సభ్యులు మాలధారణ స్వాములు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ నుంచి బిఆర్ఎస్ లోకి చేరిక...

–పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన...–గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25



(ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు కె.టీ.దొడ్డి మండలం వెంకటపురం గ్రామ బీజేపీ నాయకుడు వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమం తు నాయుడు గారు వారికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్ర మంలో వెంకటేశ్వర రెడ్డి,ప్రహ్లాద్,గోవిందు, మరియు పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణాలు అందించిన సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండల



పరిధిలోని రాజుపాలెం సహకార సంఘము పరిధిలోని రైతులకు సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి రుణాలను ఎర్రుపాలెంలోని కేంద్ర సహకార సంఘ బ్యాంకులో మేనేజర్ దివ్య తో కలసి అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజుపాలెం సహకార సంఘంలోని 26 మంది రైతులకు గాను 16 లక్షల 50 వేల రూపాయలు అందించినట్లు తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి రైతులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెనేజర్ దివ్య,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ క్యాషివేర్ మౌనిక,జానీ డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి సంఘ సెక్రెటరీ బొగ్గుల శివారెడ్డి కుంపటి శ్రీనివాసరావు సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.




## తెలంగాణ సెక్రటేరియట్‌లో అంగరంగ వైభవంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- బతుకమ్మ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రజాసాంప్రదాయాల ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగను గురువారం తెలంగాణ సెక్రటేరియట్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సెక్రటేరియట్ ఆవరణ మొత్తం రంగురంగుల పూల సువాసనతో కళకళలాడింది. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు, సిబ్బంది ఘనంగా సమర్పించారు.పాటలు పాడుతూ, అడుగులు వేసి, తెలంగాణ జాతి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా నృత్యాలతో వేదికను మరింత రంజింపజేశారు. సెక్రటేరియట్‌లో పనిచేస్తున్న సిబ్బంది, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఆహ్లాదభరిత వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రేమ్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బతుకమ్మ పూలవానగా, సంతోషాల పంటగా అందరి జీవితాల్లో పుష్పించాలని మనసారా కోరుకుంటున్నాను" అని తెలిపారు.



## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది... ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ తుడుం రాజు /పరకాల (సెప్టెంబర్ 25) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆత్మకూరు, దామెర, నడి కూడా, పరకాల టౌన్ మరియు మండలాలకు చెందిన అర్హులైన 70 మంది లబ్ధిదారులకు 20 లక్షల 50వేల రూపాయల చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేసామన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు, సన్న బియ్యం పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి శివాలయం శిథిలా వ్యవస్థలో ఉంది పునర్నిర్మిస్తారు అని కోటి ఆశలతోఎదురు చూస్తున్న గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/రాజు జమ్మికుంట మండలం కోరపల్లి



గ్రామంలో శివాలయం శిథిలా వ్యవస్థలో ఉంది పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జ్ ప్రణవ్ బాబును తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కలవడం జరిగింది గతంలో కోరపల్లి గ్రామంలో శివాలయం గుడి భూమి అన్యక్రాంతం జరగడం జరిగింది అదేవిధంగా గుడికి దీప ధూప నైవేద్యం కోసం రాకేష్ 26 రోజులు రిలే నిరాహార దీక్షలు చేశాడు అప్పుడు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గారు రిలే నిరాహార దీక్ష విరమింప చేయడం జరిగింది . 2023 సంవత్సరంలో జూన్ నెలలో దేవాదాయ అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం దేవదాయ శాఖ ద్వారా ఎండోమెంట్ పరిధిలోకి మా కోరపల్లి గ్రామ శివాలయం గుడికి సంబంధించిన భూమిని వేలం వేయడం జరిగింది పూజారికి ప్రతి నెల జీతం ఇవ్వడం జరుగుతున్నది కానీ అప్పటి ప్రభుత్వాలు శివాలయం గుడి శిథిలా వ్యవ స్థానానికి వచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు కోరపల్లి గ్రామ పురాతన శివాలయానికి కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కోరపల్లి గ్రామ ప్రజల తరఫున స్పందించి శిథిలా వ్యవస్థలో ఉన్న శివాలయం కు నిధులు మంజూరు చేయించవలసిందిగా తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ విన్నపించుకున్నారు



## అచ్చంపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా గురువారం నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాపూజీ ఆత్మీయ స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన అపార త్యాగాలు, పోరాట పటిమను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బాపూజీ చరిత్రను రానున్న తరాలకు స్ఫూర్తి పొందేలా ట్యాంక్‌బండ్‌లోని బాపూజీ విగ్రహం వద్ద జరగనున్న సామాజిక తెలంగాణ ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిస్తూ గోడపత్రికలను విడుదల చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ "సామాజిక తెలంగాణ సాధనలో మన సమాజం మాత్రమే కాకుండా ఇతర బీసీ కుల సంఘాలతో కూడి ముందుకు సాగాలి. అందరి ఐక్యతతోనే సామాజిక తెలంగాణ సాకారం అవుతుంది. కాబట్టి అందరూ కలసికట్టుగా మమేకమై కార్యాచరణ చేపట్టాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, దాసు శ్రీనివాసులు, కర్నాటి రాములు, వనం గీత, హైమావతి, ప్రశాంతి, సత్యనారాయణ, వేణు, నర్సింహ, రమేష్, భానుప్రసాద్, రవికుమార్, నరేందర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు



ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 25 )మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ తనిఖీలో ముఖ్యంగా బస్ స్టేషన్, దాబాలు, హోటళ్లు, పాన్ షాపులు, మరియు ప్రజలు ఎక్కువగా చేరుకునే ఇతర ప్రాంతాలలో ఆంటీ సబ్టోటజర్ చెక్ మరియు నారకోటిక్ చెక్స్ నిర్వహించబడ్డాయి.ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ మరియు నార్కోటిక్ డాగ్ తనిఖీలో పాల్గొని, ప్రతి మూలను శ్రద్ధగా పరిశీలించాయి. ప్రజల భద్రతను కాపాడటం, నేరాలు నివారించడం, మరియు అక్రమ మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యం.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులను గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలు ప్రజల రక్షణలో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, ప్రజల సహకారం మరింత అవసరమని ఆయన అన్నారు.ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని, జిల్లా వ్యాప్తంగా శాంతి, భద్రత పరిరక్షణ కోసం పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకుంటారని ఎస్పీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎసై శ్రీ. సత్యనారాయణ మరియు హవెలిఘనపూర్ ఎసై శ్రీ నరేష్ మరియు డాగ్ స్క్వాడ్ మరియు బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) పిఏసిఎస్ చౌటుప్పల్ యొక్క పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఉత్తర్వుల ప్రకారం సంఘంలో 11 మందికి పి ఏ సి మెంబర్లుగా ఆర్డర్ ఇచ్చారు.బోరేం నర్సిరెడ్డి,గుండెబోయిన రూపమ్మ, దూర్క కృష్ణ,పబ్బతి వెంకటయ్య,దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ,సప్పిడి వెంకట్ రెడ్డి, బాతరాజు సాయిలు,పానుగోతు సూర,దౌడీ బాలరాజు,దుబ్బాక శశిధర్ రెడ్డి అనంతరం సంఘ పాలక వర్గ సమ్మవేశం నిర్వహించారు..ఈ యొక్క సమావేశంలో సంఘ సర్వసభ్య సమావేశం తేదీ 7.10.2025 రోజున సంఘ కార్యాలయం ఆవరణంలో జరుపుటకు తీర్మాణం చేశారు.ఖ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025



## పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఉప్పరి కొమురయ్య ఏకగ్రీవ ఎన్నిక .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 సెప్టెంబర్ 2025. అమృ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొడా నర్సింహ.. ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామం లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధాన్న రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.. వర్కింగ్ ప్రెసిడెంట్గామండల రవి ఉపాధ్యక్షులుగా అబ్బదాసు సుధాకర్ మరియు బుడిగె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగాఅన్న బోయిన అనిల్ కోశాధికారిగా ముగ్రి వీరస్వామిసహాయ కార్యదర్శి. బానోత్ సుమన్ యూత్ ప్రెసిడెంట్ మేడి సాయిఅమృతండా గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మంగిలాల్ ప్రధాన కార్యదర్శి గా భూక్య బాలు సహాయ కార్యదర్శి గా నూనవత్ నర్సులని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య మోహన్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోథ్ ఈర్యా నాయక్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ మాజీ ఎంపీటీసీ రమ భాయ్ మైబు సింగ్ రాథోడ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు వెంకటేశ్వర్లు కన్నం సందీప్ మేడి సంతోష్ అన్నెబొయిన సునీల్ ధన్సింగ్ వాల్య వెంకన్న హరిసింగ్ నర్సింహ క్రిష్ణ రమేష్ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల ఏర్పాటుకు గ్రామపంచాయతీలకు సరిపడ నిధులు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 25 సెప్టెంబర్ 2025. గ్రామాలలో బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లకు నిధులు లేక మానసిక క్షోభకు గురి అవుతున్న పంచాయతీ కార్యదర్శులు,అధికారులు..కాంగ్రెస్ ప్రభుత్వంలో కలతప్పిన గ్రామాలు , నిధులు లేక లోపించిన పారిశుధ్యం..అన్ని గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,మాజీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చిన మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి . తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలబడి ఆడపడుచులకు ఆత్మ గౌరవ ప్రతీకగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బతుకమ్మ పండగ నేడు గ్రామాలలో కలతప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు చందాల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిధులు సేకరించి బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకునే దుస్థితి నేడు తెలంగాణలో కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వలన గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్పులు తెచ్చి గ్రామాలలో పరిశుద్ధ పనులు చేస్తున్నారు, డీజిల్ కు డబ్బులు లేక ట్రాక్టర్లను నడపడం లేదు, బ్లీచింగ్ పౌడర్ ,ఫాగింగ్ వీధిలైట్ల మరమ్మత్తులను పట్టించుకునే వారే లేరు.. గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయలేమని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఆదనంగా పండగ కోసం సరిపడా నిధులు కేటాయించలేదుగత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రపంచానికి బతుకమ్మ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా నిర్వహించినారు.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక గ్రామపంచాయతీలలో పాలక మండలి లేక బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు సరిగా జరగడం లేదు గ్రామాలలో పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోవడంతో పారిశుధ్యం లోపించి గ్రామాలు కలతప్పినవి. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు మరియు పార్టీ నాయకత్వం గ్రామాలలో బతుకమ్మ ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు చేయాలని తమ ఆర్థిక స్తోమతను బట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆడపడుచుల ఆశీర్వాదం పొందాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## పోచమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల స్టీల్ అందజేసిన :

బి ఆర్ ఎస్ నాయకుడు అమ్రాది జగదీష్.. ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 25//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌలాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయల స్టీల్ అందజేసినట్లు అమ్రాది జగదీష్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు జగదీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం అమ్రాది జగదీష్ ముదిరాజ్ మాట్లాడుతూ దేవాలయం నిర్మించాలంటే ఎన్నో జన్మల పుణ్యం చేసుకుంటే గానీ అలాంటి అవకాశం రాదని,నేను పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల మాజీ ఎంపి పి పి వావిలాల నర్సింలు,దౌల్తాబాద్ గ్రామ మాజీ సర్పంచి వెంకటేష్, డౌల్తాబాద్ మాజీ ఎంపీ టి సి సతీష్,బి ఆర్ ఎస్ యువ నాయకులు తుమ్మల పల్లి కిషోర్,బి ఆర్ ఎస్ నాయకులు శేఖర్ గౌడ్,సాయి కుమార్,వెంకటేష్ గౌడ్,తదితరులు ఉన్నారు

## పోక్సో కేసులో 20 సంవత్సరల కఠిన కారాగార శిక్ష మరియు 15000 రూపాయల జరిమానా -

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 25) మెదక్ జిల్లాలో జరిగిన పోక్సో ( పోక్సో) కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్షను విధించింది. ఎంచర్ల దుర్గయ్య (వయసు 58 సంవత్సరాలు) అనే వ్యక్తి 6 సంవత్సరాల బాలిక పై అఘాత్యానికి పలుపడినందుకు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు విచారణ పూర్తి చేసి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన




కారాగార శిక్ష మరియు ?15,000 జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పు వెలువరించారు.ఈ కేసులో అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డియస్పి యాదగిరి రెడ్డి ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ సమగ్ర దర్యాప్తు జరిపి సాక్షులను ప్రవేశపెట్టారు. తీర్పు వెలువడటంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం. బాలయ్య వాదన, లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్ గారు, సి డి ఓ రవీందర్ గౌడ్, ఆనంద్ ల సహకారం విశేషంగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఎస్పీడి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, బాలలపై లైంగిక దాడి వంటి ఘోర నేరాల్లో పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడరని, నిందితులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే మరింత వేగంగా న్యాయం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాలల రక్షణకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించి, తగిన రివర్డ్ మంజురు చేస్తానని అన్నారు.




## సి టి ఓ గా ఎంపికైన నాగార్జున రెడ్డిని ఘనంగా సన్మానించిన టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ యం. నాగార్జున రెడ్డి గ్రూప్– 1 పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా ఎంపిక అవ్వడంతో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ నాగార్జున రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.2008లో ఎస్ జి టి గా ప్రారంభమై, 2011లో ఏ టి డబ్ల్యూ ఓ 2012 నుండి 2025 వరకు తహశీల్దార్ గా ప్రజలకు అంకితభావంతో సేవలందించి సిటిఓ గా ఎంపిక కావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు కొల్లోజు నాగేంద్ర చారి, భీమపంగు వెంకటేశ్వర్లు, గోరెంట్ల శ్రీనివాస్, భయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మండలాల వారిగా ఎన్నికల పరిశీలకులు...

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 సెప్టెంబర్ 2025.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బీ ఆర్ ఎస్ పార్టీ,నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలకు ఎన్నికల పరిశీలకులను నియమిస్తున్నాము. మండల ఎన్నికల కమిటీలను , మండల పార్టీ అధ్యక్షులను, మండల మరియు గ్రామా కమిటీలను సమన్వయపరుస్తూ పార్టీ విజయానికి కృషి చేస్తారు.. 1) చెన్నారావుపేట మండలం గుగూలోత్ రామస్వామినాయక్ గారు2)నెక్కొండ మండలంరాయిడి రవీందర్ రెడ్డి గారు3)ఖానాపురం మండలం నల్లా మనోహర్ రెడ్డి గారు4) నర్సంపేట రూరల్ మండలం నామాల సత్యనారాయణ గారు5)నల్లబెల్లి మండలం మునిగల వెంకట్ రెడ్డి గారు 6) దుగ్గొండి మండలం నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ గారు

ఇటు..
పెద్ది సుదర్శన్ రెడ్డి
మాజీ శాసనసభ్యులు
నర్సంపేట నియోజకవర్గం.



## ఓల్డ్ ఏజ్ కిట్స్ అందజేసిన సిఐ మన్మధ కుమార్

చౌటుప్పల్బీ(ప్రజా గొంతుక న్యూస్) రాచకొండ కమీషనరేట్ మరియు అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ సీపీ ఆదేశాల మేరకు గోల్డెన్ కేర్ అనే కార్యక్రమం లో భాగంగా కేర్ ఫర్ దోస్ ఊ కేర్డ్ అస్ అనే టాగ్ లైన్ తో గురువారం రోజున చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న పేదవారైనా సీనియర్ సిటిజన్స్ కు జి. మన్మధ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చౌటుప్పల్ చేతులమీదుగా,ఓల్డ్ ఏజ్ కిట్స్ అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో కే. యాదగిరి, ఎస్సై, డి. నర్సిరెడ్డి, ఎస్సై మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

## కోర్టు ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను జడ్జి దుర్గం గణేశ్ ప్రారంభించారు. మహిళా న్యాయవాదులు. కోర్టు మహిళా సిబ్బంది పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మలతో ఆడుతూ పాడారు.



ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి తో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజిస్తారని అన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు , న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, పదాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి, ఓడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవునూరి సత్యనారాయణ, స్నేహ, సువర్ణ, సుష్మ, సుజాత, ఫర్హానా, భారతి, హారిక, మౌనిక, మహిళలు పాల్గొన్నారు.

# కార్మికుడి కుటుంబానికి మానవీయ కోణంలో పరిహారం చెల్లించాలి

సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆర్టికల్ 19డి ప్రకారం భారత దేశంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు,ఆర్టికల్ 19 ఇ ప్రకారం ఎక్కడైనా నివసించే హక్కు, ఆర్టికల్ 19 జి ప్రకారం ఇష్టం వచ్చిన వృత్తిని, వ్యాపారాన్ని ఎక్కడైనా చేపట్టే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని దాని వెలుగులోనే ఉత్తరప్రదేశ్ నుండి పాలకీడులోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ లో పని చేయడానికి వలస కార్మికులు వచ్చారు. వారికి కనీస కార్మిక హక్కులు కల్పించకుండా పని చేపించుకోవడమే కాకుండా ఒక కార్మికుడు చనిపోతే మానవీయ కోణంలో పరిహారం చెల్లించకుండా ఉండడం సరికాదు అని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య అన్నారు. టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయం లో వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోటి కార్మికుడి మృతికి నష్ట పరిహారం చెల్లించకపోవడంతో ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ఉన్న రైట్ టూ ప్రొటెస్ట్ ప్రకారం ధర్నా చేస్తే పోలీసులు నిర్బంధం ప్రయోగించడం,నిర్బంధం పై తిరుగుబాటు చేస్తే కేసులు పెట్టి వేదించడం కాకుండా పోలీసులు పరిహారం ఇప్పించడానికి కృషి చేయాలి అని ఆయన అన్నారు.కాబట్టి మృతి చెందిన కార్మికుడికి పోలీసులు వెంటనే పరిహారం చెల్లించేలా యాజమాన్యం పై ఒత్తిడి తేవాలి.తోటి కార్మికుడికి పరిహారం ఇప్పించాలనే బలమైన వాంఛతో ఆకస్మికంగా చేసిన తిరుగుబాటును ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దానిగా భావించకుండా కేసుల నుండి వారిని మినహాయించాలి అని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి ఈ సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించడానికి ప్రయత్నించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ లు రేపాక లింగయ్య, షేక్ సుభాని, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరన్న, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె యోగానంద్, డిటిఎఫ్ నాయకులు షేక్ ఉమర్, కార్మిక, రైతు సంఘాల నాయకులు అబ్దుల్ కరీం, మందడి వేంకటరెడ్డి,నర్సింహారావ్ పాల్గొన్నారు.






## కొప్పోలులో సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామపంచాయతీలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను గురువారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉంటాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక,కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,గుర్రంపోడు ఎస్సైపసుపులేటి మధు, మాజీ ఎంపీపీ జగదీష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సతీష్,మాజీ సర్పంచ్ లు తిరుగుడు లింగారెడ్డి,బొమ్ము శ్రీనివాస్ యాదవ్,బల్గురి నగేష్ గౌడ్,నాగరాజు,రమేష్, రవి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు: గుర్రంపోడు మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా గుర్రంపోడు మండలంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించి అమ్మ పేరుతో మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండాల నవీన్ రెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జినుకల వెంకటేష్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు గోగుల రవి బీజేవైఎం అధ్యక్షుడు తూటుపల్లి రామకృష్ణ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటాపురం శ్రీను మండల సీనియర్ నాయకులు తేలుకుంట్ల రవి భూత్ అధ్యక్షుల బైరవైన గణేష్ సింగం నరేష్, గుర్రం రవి వాకిటి శివ, బొడ్డుపల్లి కొండల్, శంకర్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు





## పాస్ పోర్ట్ మిస్సింగ్ దాడి అజయ్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ పెద్దపల్లి రూరల్ అప్పన్నపేట గ్రామానికి చెందిన దాడి అజయ్ తండ్రి వీరయ్య వయస్సు 30 సంవత్సరాలు అను అతను కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్ళడానిక అప్పన్నపేట నుండి జగిత్యాల ఏజెంట్ ఆఫీస్ కు బైక్ పైన వెళ్తుండగా బండి లో నుండి ఎక్స్ 6050135 నంబరుగల పాస్ పోర్ట్ పోవడం జరిగింది కావున ఎవరికైనా దొరికిన నా చిరునామాకు పంపగలరు తను బాదవప్తహృదయం తో తన బాధను చెప్పుకుంటు విలపించాడు






## ఆదివాసి ధర్మ యుద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 25 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిఈనెల 28 న భద్రాచలంలో ఆదివాసి ధర్నా యుద్ధం కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి అని సాయిరాంపురం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.చట్టబద్ధం లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని.ఆదివాసి అస్తిత్వం కోసం చేపట్టే కార్యక్రమం కనుక ప్రతి ఒక్కరు జాతి అస్థిత్వం కోసం హాజరుకావాలని పిలుపునిచ్చారు.కనుక సంఘ భేదాభిప్రాయాలు లేకుండా పచ్చ జెండా పట్టుకొని ఆదివాసీలు అందరూ స్వచ్ఛందంగా హాజరుకావాలనీ పిలుపునివ్వడం జరిగింది.ఈ ధర్మ యుద్ధ ర్యాలీ ఉదయం 11 గంటలకు బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభం అవుతుందని మార్కెట్ యార్డ్ గ్రౌండ్ లో సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు సున్నం చిన్నారాజులు సున్నం వీరస్వామి,కొర్స శివకృష్ణ,పెనుబల్లి నగేష్,సున్నం నాగరాజు,సున్నం రామకృష్ణ,వట్టం బాబురావు,సవలం వెంకటేష్ మరియు సున్నం రమేష్ తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు.



## కూష్మాండదేవి అవతారములో అమ్మవారు

విజయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో....గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపెల్లి మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విజయదుర్గ సేవాసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో నాల్గవ రోజు గురువారం శ్రీ కూష్మాండదేవి (అన్నపూర్ణ) అవతారములో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఉదయం స్థాపిత దేవతల పూజ,మహాపూజ,ఓడిబియ్యము,పచ్చని పుష్పములతో అర్చన. పూలతో అలంకరణ, మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ, నైవేద్యము అలిశంత గుడాలు,పులిహోరమధ్యాహ్నం అన్న ప్రసాదము అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం,పులిహోర, సాయంత్రం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాదం, సమర్పించారు.పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి ఈ సందర్భంగా అన్నధాత దంపతులు, డా? సుంకిసాని రాజసుమన్ రావు, నాగరాణి చైర్మన్ పి.ఎ.సి.ఎస్ గొల్లపెల్లి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇందిరమ్మ రాజ్యంలోనే ఇండ్ల పంపిణీ సాధ్యం

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో గురువారం ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల పెద్దగెట్ దగ్గర యారా రేణుక (పువ్వుల రామచంద్రయ్య),హరిజన వాడాలో నాగని వెంకటమ్మ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మార్కెట్ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,డైరెక్టర్లు తమ్మలి రామచంద్రయ్య,నాగని ఎల్లయ్య,చాకలి రామయ్య, కడుమూరి రాంరెడ్డి,మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్,ఇది గల శ్రీనివాస్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,మిద్దె భీమయ్య,బిసి టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,ఘంటసాల పెంటయ్య, నాగని పాపయ్య,కృష్ణయ్య,కోడిగే రాములు,తదితరులు పాల్గొన్నారు.



## గంగపుత్రుల సమస్యలు పరిష్కరించండి.. తుక్కుగూడ కమిషనర్ కి వినతి పత్రం

రావిరాల పెద్ద చెరువులో.. గుర్రపు టేకు ఆకులు చాలా పెరిగిపోయి ఉన్నాయి.. పాశం నరసింహారావు వేటకు వెళ్లే మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతున్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహ రావ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామంలో.... ఉన్నటువంటి సమస్యలపై రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ.. పెద్ద చెరువు లో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉండడంతో.. రాత్రి వేళల్లో మూడు గంటల సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేస్తూ.. వెంటనే రావిరాల పెద్ద చెరువులో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉన్నందున వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం26సెప్టెంబర్2025




# గాంధీభవన్‌లో ప్రపంచ ఫార్మసీ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :– ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఘనంగా కార్యక్రమం జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్ పాల్గొన్నారు. అదే విధంగా ఫార్మసీ రంగానికి చెందిన నిపుణులు, ఫార్మసిస్టులు హాజరయ్యారు. టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డా. రాజీవ్ మాట్లాడుతూ "ఫార్మసిస్టులు కేవలం మందులు ఇచ్చే వారు మాత్రమే కాదు, ఆరోగ్యరంగంలో కీలక పాత్ర పోషించే వారు. ప్రజలకు సరైన మందులు సరైన సమయంలో అందించడం, మందుల వినియోగంపై అవగాహన కల్పించడం, దుష్ప్రభావాలపై హెచ్చరించడం వంటి బాధ్యతలు ఫార్మసిస్టుల భుజాన ఉన్నాయి. వారి సేవలు మరింత గుర్తింపు పొందాలి" అన్నారు. "వైద్య శాస్త్రం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే స్థాయిలో ఫార్మసీ రంగం కూడా విస్తరిస్తోంది. ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే బారి ఎత్తున కేవలం వైద్య రంగం లోనే 8000 వేల పైగా పోస్టులు భర్తీ చేయడం జరిగింది , ఇదే వైద్య రంగం పైన ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం . కొత్త ఔషధాల పరిశోధన, ప్రజలకు అందుబాటులోకి తేవడంలో ఫార్మసిస్టుల పాత్ర అపారమైనది. ఈ దినోత్సవం వారిని గౌరవించే రోజు" అన్నారు. 'మందులు ఇవ్వడం కాదు %-% ఆరోగ్యాన్ని అందించడం' అనే నినాదంతో వారు ముందుకు సాగుతున్నారు. సమాజంలో వారికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా, పాల్గొన్న ఫార్మసిస్టులను సత్కరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.పి.ఎ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు టి.శివకుమార్, ఉపాధ్యక్షుడు ఎం.ఎ.అలీం, రాష్ట్ర మహిళా విభాగం ఇంచార్జ్ టి.గాయత్రి,రాష్ట్ర ఇంచార్జ్ నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిహెచ్ తిరుమల్ రావు,రాష్ట్ర కోశాధికారి ఎ.బసు, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, ఫార్మసిస్ట్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు




# అభివృద్ధిపనులుత్వరగాపూర్తయ్యేలా చూడాలి: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాగొంతుక) : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి, డీఈ శ్రీదేవి, డీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ సంతోష్, ఏఈ మన్యం టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామాపూర్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ సీతారామాంజేయ దేవస్థాన మరియు దేవస్థాన చైర్మన్ గోపి వీరా రెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాత మండపం వద్ద పురోహితులు వేద పండితులు వేదమంత్రాలతో సప్త చండీ యాగం ను హోమము పుణ్యాహవాచనము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ..గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంట, పిల్లాపాపలు చల్లగా ఉండాలని ప్రతి సంవత్సరం అమ్మవారిని నిలుపుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోమాల ధారణ భక్తులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు తదితరు. పాల్గొన్నారు.




## గడువు ముగిసిన కూల్ డ్రింక్స్, మరియు

# తినుబండారాలు.. అమ్ముతున్న కిరాణం షాపులు బేకరీలు.

ప్రజా గొంతుక ప్రతినిధి /తుడుం రాజు/ ఆత్మకూరు (సెప్టెంబర్ 23) :హనుమకొండ జిల్లా పరకాల శాయంపేట, ఆత్మకూరు దామెర మండలాలలో కొక్కకోలా, పెప్సీ, హ్యాపీ కూల్ డ్రింక్స్ కంపెనీల సరఫరా ద్వారా మార్కెట్లో లభ్యమవుతున్న కోకో కోలా, స్ప్రైట్, తంసప్, మాజా, పలిపీ ఆరెంజ్, పెప్సీ, స్లైస్, ఆపిల్ జ్యూస్, బాదం జ్యూస్, ఓఆర్ఎస్ జ్యూస్ వంటి పానీయాలు, బేకరీ ఐటమ్స్ దిల్ పసంద్, ఎగ్ పప్పు, కర్రీ పప్పు, చికెన్ పప్పు స్వీట్ హౌస్లలోని లడ్డూలు ,బాదుషాలు, స్వీట్లు మటన్ విక్రయ కేంద్రాల్లోని మటన్, పాల ఉత్పత్తులు పాలు, పెరుగు, వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు తెచ్చిపెడుతున్నాయి.తేదీలు స్పష్టంగా ముద్రించబడినప్పటికీ, విక్రయ కేంద్రాలలో అమ్ముడు కాని స్టాక్ కాలం చెల్లినా కొత్త సరుకుతో మార్పిడి చేయకుండా, పాతదాన్నే కొనసాగిస్తున్నారు. కొంతమంది డీలర్లు, సరఫరాదారులు బాటిళ్లపై, ప్యాకెట్లపై ముద్రించబడిన గడువు తేదీలను తొలగించి విక్రయాలు జరుపుతున్నట్టు చుట్టూ మండలాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నిర్లక్ష్యంతో సాధారణ ప్రజలు తెలియక తాగి ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. కంపెనీలు, డీలర్లు, సరఫరాదారులు పట్టించుకోకపోగా, సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులూ మూకుమ్మడిగా మామూళ్ల మత్తులో తూగుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని,బాధ్యతలేని కంపెనీలు, డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలంటూ బాధితులు కోరుతున్నారు.

# దుర్గామాతలి మండపాలని సందర్శించి ప్రత్యేక పూజల్లోపాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:25నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రములో ఉదయ్ స్వామి యూత్ ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నపెద్దవూర మండల కేంద్రములో ఈదా వెంకటేష్ గారి ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నచలకుర్తి శ్రీ దుర్గా మాత యూత్ మరియు విగ్రహ దాత సల్లా అంజిరెడ్డి ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నహాలియ మున్సిపాలిటీ పరిధిలోని,సాగర్ రోడ్ నందు గడ్డం ప్రశాంత్ ఆధ్వర్యంలో కె.యస్.యూత్ ఆహ్వానం మేరకు దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,సల్లా అంజిరెడ్డి,చామల జయంత్ రెడ్డి,చామల సురేందర్ రెడ్డి,శీలం సైదిరెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,గజ్జల నాగార్జున రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,మధు,హరీష్,శంకర్, శ్రీకాంత్,పునిత్,అనిల్, మనోజ్,శరత్, గణేష్, రాకేష్,నవీన్,గోపాల్, అశోక్,హరి,కిరణ్,యజాష్, ముషారఫ్, బ్రహ్మాచారి,మోహన్,చలకుర్తి స్వాములు,పెద్దవూర స్వాములు మరియు హాలియ మున్సిపాలిటీ కె.యస్ యూత్ స్వాములు తదితరులు పాల్గొన్నారు....





## ఆటోలలో ప్రయాణాలు అటోఇటో ప్రమాదాలు

# జరుగుతున్నపట్టించుకోని వైనం...

మైనర్ పిల్లలే కూలీలు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.వ్యవసాయపనులకువెళ్తున్న మహిళా కూలీలు ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.రెక్కాడితేగానీడొక్కాడనిపరిస్థితి వీరిది.ఎక్కడ పని దొరికితేఅక్కడకుచేరుకోవడానికివీరుప్రైవేటువాహనాలనుఆశ్రయిస్తుంటారు.నిత్యం గద్వాల, మల్దకల్,అయిజతదితరమండలాలోమిరప,పత్తిచేనులోపనిచేసేందుకుకేటిదొడ్డి,ధరూర్,గట్టుమండలాలనుంచికూలీలను తరలిస్తున్నారు. అయిజ,మల్దకల్,గద్వాల,ధరూర్,కేటిదొడ్డిమండలాలకు వెళ్లే మార్గాల్లో ఆటోల్లోకూలీలను,పరిమితికిమించిఎక్కిస్తున్నారు.ఒక్కోఆటోలో30మందికిపైగాప్రయాణంచేస్తున్నారు.ఈదారుల్లోలారీలు,బస్సులుఇతరభారీవాహనాలరద్దీఅధికంగాఉంటుంది.ఆటోలుకూడా అతివేగంతోవెళతుంటాయి.ఇలాంటిపరిస్థితుల్లోపట్టుతప్పితేప్రయాణికులప్రాణాలకేప్రమాదం. ఇప్పటికైనాప్రయాణికులుతమక్షేమాన్నిదృష్టిలో పెట్టుకునిసురక్షితప్రయాణానికిప్రాధాన్యమివ్వాలనీప్రజలుకోరుతున్నారు.అధికారులుకూడాఇల-సామర్థ్యానికిమించిఆటోల్లోప్రయాణికులను ఎక్కించుకోకుండాచర్యలుతీసుకోవాలనిప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# జర్నలిస్ట్ రమేష్ గౌడ్‌నుసన్మానించిన గౌడ సంఘాల నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / నర్సంపేట (సెప్టెంబర్ 25) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యుఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికైన అనంతుల రమేష్ గౌడ్ ను పట్టణ గౌడ సంఘం, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ, గౌడ జర్నలిస్ట్ సోదరులు గురువారం షాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులు, జర్నలిస్ట్ ల సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ గౌడ సంఘ నూతన అధ్యక్ష కార్యదర్శి కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు గాదగోని సాంబయ్య గౌడ్,ఆర్థిక కార్యదర్శులు గిరగాని కిరణ్ గౌడ్, నాతి సదానందం గౌడ్,కమిటీ సభ్యులు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్ వేముల కృష్ణ గౌడ్,నాగెల్లి ప్రమోద్ గౌడ్, మొగలగాని సురేష్ గౌడ్, సుక్క రవి గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, సంఘ పెద్ద మనుషులు కొయ్యడి కిరణ్ గౌడ్, నాగెల్లి సారంగం గౌడ్,గాదెగోని సాంబయ్య గౌడ్, తాబేటి లక్ష్మణ్, గౌడ్ ఏకాంతం గౌడ్,మల్లేష్ గౌడ్,కుమారస్వామి గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జునూరు నరేష్ గౌడ్, గంధసిరి సాంబ్రాజ్యం గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గల కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేసిన పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, పార్టీ రాజకీయ సిద్ధాంతం ఏకాత్మతా మానవతా వాదాన్ని రూపొందించడంలో, పార్టీని దేశమంతటా విస్తరించడంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మర్చిపోలేనిది. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. ఇది భారతదేశం ఒక స్వతంత్ర, స్వావలంబన దేశంగా ఉండటమే ప్రధాన ఉద్దేశ్యం. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సోషలిజం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారత దేశం ఆధారపడ కూడదని పేర్కొన్నాడు. తాను ప్రవచించిన, నిర్దేశించిన మార్గం అంత్యోదయతో ప్రభుత్వ ఫలాలు అట్టడుగు వర్గానికి చెందిన అత్యంత చివరి వ్యక్తి వరకు చేరుకోవాలన్న దృఢ సంకల్పం బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సమర్ధవంతంగా కొనసాగుతుందన్న విశ్వాసం సమాజంలో కనిపిస్తుంది అన్ని అన్నారు. పండిట్ దీన్ దయాల్ జీ స్ఫూర్తితో సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు భారతదేశాన్ని ప్రపంచంలోనే పరమ వైభవ స్థితిలో ఉంచేందుకు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో విశేష కృషి భవిష్యత్తులో నిర్మాణం అవుతూనే ఉంటుంది. దీన్దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకిత భావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు సంజీవ, నరసింహ రాజు, బాలకృష్ణ, సురేందర్, బబ్లూ సింగ్, శేఖర్, సుబ్రమణ్యం, శ్యామ్ యాదవ్, గోపాల్ విశాల్ సింగ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన

-బి. ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో జరిగిన కుర్వపల్లి మద్దిలేటి గారి కుమారుడు అనిల్ మరియు సద్దలోనిపల్లి బాలరా ముడు గారి కుమార్తె హైమావతి గార్ల నిశ్చితార్థమహోత్సవానికిహాజరై,కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట రాముడు, ఆంజనేయులు, శివ ప్రసాద్, మధు, బజారి, పాండు, నరసింహ, సుధాకర్, రాకేష్, వెంకటేష్, తిమ్మప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## గడువు ముగిసిన కూల్ డ్రింక్స్, మరియు తినుబండారాలు.. అమ్ముతున్నకిరాణంషాపులుబేకరీలు.




ప్రజా గొంతుక ప్రతినిధి /తుడుం రాజు/ ఆత్మకూరు (సెప్టెంబర్ 23) :హనుమకొండ జిల్లా పరకాల శాయంపేట, ఆత్మకూరు దామెర మండలాలలో కొక్కకోలా, పెప్సీ, హ్యాపీ కూల్ డ్రింక్స్ కంపెనీల సరఫరా ద్వారా మార్కెట్లో లభ్యమవుతున్న కోకో కోలా, స్ప్రైట్, తంసప్, మాజా, పలిపీ ఆరెంజ్, పెప్సీ, స్లైస్, ఆపిల్ జ్యూస్, బాదం జ్యూస్, ఓఆర్ఎస్ జ్యూస్ వంటి పానీయాలు, బేకరీ ఐటమ్స్ దిల్ పసంద్, ఎగ్ పప్పు, కర్రీ పప్పు, చికెన్ పప్పు స్వీట్ హౌస్లలోని లడ్డూలు ,బాదుషాలు, స్వీట్లు మటన్ విక్రయ కేంద్రాల్లోని మటన్, పాల ఉత్పత్తులు పాలు, పెరుగు, వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు తెచ్చిపెడుతున్నాయి.తేదీలు స్పష్టంగా ముద్రించబడినప్పటికీ, విక్రయ కేంద్రాలలో అమ్ముడు కాని స్టాక్ కాలం చెల్లినా కొత్త సరుకుతో మార్పిడి చేయకుండా, పాతదాన్నే కొనసాగిస్తున్నారు. కొంతమంది డీలర్లు, సరఫరాదారులు బాటిళ్లపై, ప్యాకెట్లపై ముద్రించబడిన గడువు తేదీలను తొలగించి విక్రయాలు జరుపుతున్నట్టు చుట్టూ మండలాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నిర్లక్ష్యంతో సాధారణ ప్రజలు తెలియక తాగి ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. కంపెనీలు, డీలర్లు, సరఫరాదారులు పట్టించుకోకపోగా, సంబంధిత అధికారులూ మూకుమ్మడిగా మామూళ్ల మత్తులో తూగుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని,బాధ్యతలేని కంపెనీలు, డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలంటూ బాధితులు కోరుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని పుర్సం పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎర్రం మహేష్ 60.000 వేల రూపాయలు మరియు శేఖర్ రెడ్డి కి 12000 వేల రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మండల నాయకుల తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు.పరిగి నియోజక వర్గంలోనీ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అట్టి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీ, పంచాయతీ కార్యదర్శి ,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డిగ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య ,సీనియర్ నాయకులు యాదయ్య,జంగయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సున్నల ఆంజనేయులు,రామచంద్రి,రాములు, కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిమండల కేంద్రంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ కు ఘనంగా నివాళి....



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని సేవాపక్షంలో 15 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు దీన్ దయాల్ ఉపాధ్యాయులకు ఘనంగా వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో నివాళి అర్పించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్య క్షులు మధుసూదన్ గౌడ్ గారు మరియు సేవా పక్షం ఇన్చార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పైపాడు వెంకటే శ్వర్లులి గారు హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ తల్లి రామ్ ప్యారి తండ్రి భగవత్ ప్రసాద్ ఉపాధ్యాయ పుణ్య దంపతులకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధురై జిల్లా నాగల చంద్ర మూన్అనేగ్రామంలో జన్మించ%జ%డం జరిగింది చిన్నతనంలో ఇతనిని దీనా అని పిలిచేవారు ఇతడు పదవ తరగతి సిక్కాలోని కళ్యాణి హైస్కూల్లో ప్రథమ స్థానంలో రావడం ద్వారా సిక్కరాజు అయినటువంటి కళ్యాణ్ సింగ్ ఉపాధ్యాయ కు బంగారు పథకంతో పాటు 250 రూపాయలు నగదు ఇచ్చి అతని ఖర్చులకు నెలకు 10 పది రూపాయల స్కాలర్షిప్ ను ప్రకటించడం జరిగింది తర్వాత కాన్పూర్ సత్య ధర్మ కళాశాలలో బియ్యం పూర్తి చేయడం జరిగింది. ఇతడు చిన్ననాటి నుండే చదువు పట్ల మమేకం పెంచుకోవడం జరిగింది 1930 కాన్పూర్లో ఆర్ఎస్ఎస్ తో పరిచయాలు ఏర్పడ్డాయి ఆర్ఎస్ ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ దేవ్ బద్నేకర్తో పరిచయాలు ఏర్పడి 1939 1942 రెండవ వర్గ శిక్షణ కార్యక్రమంలో ప్రచారకర్తగా ఆర్ఎస్ఎస్ లో పనిచేయడం జరిగింది ఇతడు ఒక జాతీయవాది పరాయి పాలన నుండి విముక్తి చెందిన భారత దేశాన్ని ఆర్టికల్ 370 ద్వారా జవహర్లాల్ నెహ్రూ గారు జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ నువ్యతిరేకించిన మొట్టమొదటి వ్యక్తిగా పేరు పొందారు కొద్ది రోజులకు జన సంఘం వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీతో పరిచయాలు ఏర్పడి జన సంఘ పార్టీలో ముఖ్య స్థానంలో పనిచేయడంలి జరిగింది ఇతడు ఆదర్శ కర్మయోగి గొప్ప దార్శనికుడు విలక్షణ ఆలోచనపరుడు దూరదృష్ట కలిగిన రాజనీతిజ్ఞుడుగా పండిట్ దీన్ దయాల్ తీరు పొందారు తర్వాత జనసంఘ్ పార్టీలో కీలకంగా వ్యవహరించి ప్రజలలోకి పార్టీని తీసుకుపోవడంలో ఇతని యొక్క పాత్ర క్రియాశీలకమైనదిగా చెప్పవచ్చు ఇతడు విదేశీ వస్తువులపై ఆధారపడడాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాడుదీని ద్వారా నవభారత నిర్మాణం సాధించలేమని చెప్పినటువంటి వ్యక్తి దాని స్థానంలో స్వదేశీ వస్తువుల ఉత్పత్తిని పెంచి వినియోగంలోకిలి తీసుకురావాలని బలంగా కోరుకున్నాడు తర్వాత జనసంక్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీపై బహిరంగానే విమర్శలు చేసినటువంటి వ్యక్తి దీన్ దయాలు ఉపాధ్యాయఇతడు 1966 కాలికట్ సమావేశం ద్వారా జనసం అధ్యక్షుడిగా నియమించబడ్డాడు తర్వాత 1968 ఫిబ్రవరి 11వ తారీఖున రైలు ప్రయాణంలో లక్నో టు పాట్నా వెళ్లేలి రైలు ప్రయాణంలో అనుమానాస్పదంగా మరణించడం జరిగింది కాబట్టి ఇతనికి ఉన్నటువంటి దేశభక్తి దేశ సేవ జాతీయ వాదాలను ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ప్రజలందరూ అవగాహన చేసుకుని ఇతడు యొక్క ఆదర్శాలను ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నవభారత నిర్మాణం కోసం కృషి చేయాలని వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు కోరారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఓబిసి మోర్చ అధ్యక్షులు పరుశరాముడు కిసాన్ మోర్చా అధ్యక్షులు అయ్యరాజు ప్రధాన కార్యదర్శి మనోహర్ బూత్ అధ్యక్షులుశ్రీనివాసులు రాఘవేంద్ర ఈశ్వర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశ జ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం

### టీపీసీసీ జాయింట్ కన్వీనర్ - జంగిటి నరేష్ కుమార్



ప్రజా గొంతుక/బచ్చన్నపేట ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసినందుకుగాను హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎమ్మార్పీఎస్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ మరియు ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నగారిగారి ప్రీతం మరియు టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్సీ విభాగం వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ వివిధ జిల్లాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన జంగిటి నరేష్

హైదరాబాదులోని డిఎస్ఎస్ భవన్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరీగారి ప్రితం ని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్ అనంతరం రాబోవు రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ప్రజల పేదరిక నిర్మూలనాలకు స్వయం సహాయక సేవల గురించి మాట్లాడడం జరిగింది బచ్చన్నపేట మండలంలో వెనుకబడిన ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ద్వారా ఉపాధి అవకాశాలు అందుతాయని కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హామీ ఇవ్వడం జరిగింది

# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు.బచ్చన్నపేట మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ సందర్భంగా సినియర్ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి జండా ఆవిష్కరించారు.మండల మహాసభ బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగిందీ ఈ సందర్భంగా వ్యవసాయ రంగం సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూలి వానాకాలం సీజన్ లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రవేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ. 54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ. 44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని అన్నారు. రుణమాఫీ పథకం వర్తించని రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రైతుల ఆత్మహత్యల్లో పత్తి రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవడం నిత్యం చూస్తున్నామని అన్నారు.దిగుమతి సుంకం ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్యా చందు నాయక్, మండల నాయకులు రావుల రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య బోడపట్ల బాలరాజు,మిల్లపురం ఎల్లయ్య, ముచ్చన్నపల్లి కుమార్ నడిగొట్టు నర్సింహులు ఉప్పల గాలయ్య గుడికందుల కనకయ్య చొక్కం సులోచన బాదెంగుల బాలరాములు గజ్వెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.